VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

704779

విశాలాంధ్ర చందా వివరాలు

	పోస్టుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 2-00	రు. 2-10
3 నెలలకు	22-00	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఈరేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే పత్రికనిచ్చును

శ్రీ స్వరణ్ సింగ్ ఎన్నిక

న్యూఢిల్లీ, ఆగస్టు 17

ప్రపంచ వ్యవహారాల భారతీయ మండలి అధ్యక్షులుగా మాజీ విదేశాంగశాఖ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ఎన్నికయ్యారు

1948నుండి ఈపదవిని నిర్వహిస్తున్న డాక్టర్ హెచ్. ఎన్. కుంజ్రూ పదవీ విరమణ చేయడంతో ఈ ఖాళీ ఏర్పడింది.

సంపుటి 26 సంచిక 114 | విజయవాడ 18—8—76 బుధవారం | 6 పేజీలు 25 పైసలు

శాంతిరక్షణ శ్రేణుల పటిష్టతకు వ్యత్యాసాల తొలగింపు అవసరం

ద్విపక్ష సమస్యలు అలీన ఉద్యమ ఐక్యతకు బంగకరం కారాదని శిఖరాగ్ర సభలో భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఉద్ఘాటన

కొలంబో, ఆగస్టు 17

మైత్రిని, ఐక్యతను పెంపొందించి విభజనలను, వ్యత్యాసాలను తగ్గించి, శాంతి రక్షణ శ్రేణులను ఛేదించరానివిగా చేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు ఇక్కడి అలీన దేశాలకు హాజరైన నాలుగు ఖండాల ప్రభుత్వాధినేతలకు విజ్ఞప్తి చేశారు.

అలీన ఉద్యమ ఐక్యతను నొక్కి చెప్పుతూ మూపొందించుకోవాలనేది దీని అర్థమనిఅమె అన్నారు.

అల్జీర్స్ శిఖరాగ్ర సభ అనంతరం అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలన్నవస్తాసనూ సాంకేతిక పరిజ్ఞానం గలదేశాలతో పోటీ పడేందుకు కేవలం వనరులు కలిగి వుండటం సరిపోదని అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ వస్తువులకు తగిన మూల్యాన్ని డిమాండ్ చేయటం ఉచితమని అదే సమయంలో స్వావలంబన స్థాయిని పెరే ప్రయత్నాన్ని ఏ మాత్రం సడలించరాదని అమె అన్నారు,

ఐక్య సమాదారపంద అవశ్యకతను వివరిస్తూ అలీన దేశాలమధ్య నిర్వహణకు సంబంధించిన సహకారానికి ఇది తక్కిన ఉదాహరణ అనీ అలీన దేశాలలో రాజకీయ ఆర్థిక పరిణామాలను అలీన దృక్పథంతో పరస్పరం అందించుకోగలుగుతామని అమె అన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం వనరులను పంచుకోవడంలో నూతన స్వరూపాన్ని ఐదవ శిఖరాగ్ర మహాసభ రూపొందిస్తుందనీ వలస పాలనతత్వం, విలువలపై ఆధారపడే మన సత్తాత్వాన్ని తుత్తునుకలు ఇది అంత మొందిస్తుందనీ అమె అభావం వ్యక్తం చేశారు

సామనస్యం ప్రాముఖ్యత

ఇప్పుడు మన ముందు సవాళ్ళు, అవకాశాలు వున్నాయి ఎంత వత్తిడి వచ్చినప్పటికీ మన ఐక్యతనూ సమగ్రతను మరింతగా పటిష్టపరచం చేసుకొని అగ్ని పరీక్షకు నిలిచిన మన మూలాలకు పునరంకితం కావడం మన ముందున్న సవాలు సామనస్యంద్వారా వివిధరాయబీకులద్వారా సహకారం ద్వారా అభివృద్ధితో కూడిన స్వేచ్ఛద్వారా మన వ్యక్తిత్వాలను కాపాడుకోవడం ద్వారా

(మిగతా 5 వ పేజీలో)

సోమవారంనాడు హైద్రాబాద్ రాజ్‌భవన్‌లో నూతన మంత్రులు శ్రీ చేబ్రోలు హనుమయ్య, శ్రీమతి కృష్ణవేణిసంజీవయ్యలచే ప్రమాణస్వీకారంచేయిస్తున్న రాష్ట్రగవర్నర్ శ్రీ ఆర్. డి భండారీ

భారత్‌లో అమెరికా గుత్తకంపెనీ కార్గేట్ ఆధిపత్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 17 పొడి ఉత్పత్తి చెయ్యగా ఒక్క కార్గేట్ సంస్థ భారతదేశంలోని అమెరికా బహుళజాతి 220 టన్నులు ఉత్పత్తి చేసింది. 1978 లో కంపెనీకి చెందిన 'కార్గేట్ పామోలివ్" మొత్తం 488 టన్నులు ఉత్పత్తికాగా అమెరికా కంపెనీ 1976 లో దు 83 2 లక్షలు రికా బహుళజాతి కంపెనీ వాటా 418 లాభం సంపాదించింది 1975 డిసెంబరు టన్నులు ఉంది 1971 లో ఇది ఇ-కా పెరిగింది మొత్తం ఉత్పత్తి 932 టన్నులు అందులో కార్గేట్ కంపెనీ వాటా 707 టన్నులు

అయితే టూత్ పేస్టు విషయంలో మాత్రం అంత అధిక ఉత్పత్తి జరగలేదు 1965 లో మొత్తం ఉత్పత్తి 3,124 టన్నులు ఉంటే అందులో కార్గేట్ కంపెనీ వాటా 1 537 టన్నులు ఉంది 1975 లో కూడా మొత్తం ఉత్పత్తి 4864 టన్నులు కాగా ఈ గుత్త సంస్థ ఉత్పత్తి 2 293 టన్నులు ఉంది.

ఆగస్టు 11 వ తేదీన లోక్‌సభలో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా లైసెన్సు యిచ్చినదానికంటే ఎక్కువగా కార్గేట్ సంస్థ టూత్ పేస్టు ఉత్పత్తి చేస్తూందని తెలిపారు

ఈ విధంగా ఎక్కువ ఉత్పత్తి ఎందుకు జరుగుతుందో ప్రభుత్వం పరిశీలించినట్లు లేదు అంతేగాకుండా ఇటీవల ఆ కంపెనీ ఉత్పత్తి నాణ్యత తగ్గినట్లు వచ్చిన ఫిర్యాదు అపై గూడా చర్యలు గైకొన్నట్లుసమాచారం లేదు (స ఎస్,ఎస)

ఐ. రా. స. 145 వ సభ్య దేశంగా సెషెల్స్

బారన్, ఆగస్టు 17

ఐక్యరాజ్య సమితిలో 145 వ సభ్య దేశంగా హిందూ మహాసముద్ర దీవులు సెషెల్స్ ప్రవేశానికి యిచ్చిన మార్గం సుగమమైంది

సెషెల్స్‌కు సభ్యత్వ మివ్వవలసిందిగా భద్రతా సమితి విన్న జనరల్ అసెంబ్లీకి ఏకగ్రీవంగా సిఫారసు చేసింది. సెప్టెంబరు 21 న ప్రారంభమయ్యే వచ్చే సమావేశంలో జనరల్‌అసెంబ్లీ అవసరమైన లాంఛనాలను పూర్తి చేస్తుంది

గత జూన్‌లో సెషెల్స్‌దీవులు స్వతంత్ర దేశంగా ప్రకటించబడిన విషయం పాఠకులకు తెలిసింది.

బ్రిటిష్ రాయబారి హర్షం

భద్రతాసమితి తీసుకున్న నిర్ణయాన్ని బ్రిటిష్ రాయబారి బరిచర్డ్ హర్షిస్తూ నూతనదేశ ఆర్థిక సామాజికాభివృద్ధికి బ్రిటన్ నిరంతర తోడ్పాటు వుండగలదని సెషెల్స్ ప్రభుత్వానికి హామీ యిచ్చారు.

అంగోలా, మాల్దీవులు సెషెల్స్‌కు పూర్తి సభ్యత్వం

అలీన శిఖరాగ్రసభ ఏకగ్రీవ నిర్ణయం

కొలంబో, ఆగస్టు 17

అంగోలా, మాల్దీవులు కామొరాస్ సెషెల్స్‌లను పూర్తిస్థాయి సభ్యులుగా ఐదవ అలీన శిఖరాగ్ర మహాసభ నేడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

నేటి ఉదయం శిఖరాగ్రసభ రెండవ పీఠికి సమావేశాన్ని మహాసభ అధ్యక్షులు శ్రీమతి సిరిమావో బండారునాయకే ప్రారంభించిన తరువాత ఏకగ్రీవ ఎన్నిక జరిగింది

అతిథిదేశాలుగా ఫిలిప్పైన్స్, పోర్చుగల్, రుమేనియా, స్విడ్జర్లాండ్

శిఖరాగ్ర సమావేశం ఫిలిప్పైన్స్, పోర్చుగల్, రుమేనియా, స్విడ్జర్లాండ్‌లను అతిథి దేశాలుగా ఏకగ్రీవంగా ఆమోదించింది

స్వాతంత్ర్యాన్ని కోరుతున్న సెంట్రల్ అమెరికన్, బ్రిటిష్ టూవాంగ్ లెబిక్కికి సమావేశంలో ప్రవంగించడానికి హక్కుకల్పిస్తూ ప్రత్యేక ప్రతిపత్తి మంజూరు చేసింది

ఇస్లామిక్ మహాసభ ప్రధాన కార్యదర్శికి పరిశీలక హోదాను సమతించింది.

రు. 9 లక్షలవిలువైన డాక్యుమెంట్ల స్వాధీనం

బొంబాయి ఆగస్టు 17

బ్రాన్స్‌పోర్టు కంట్రాక్టర్ల వవక్తిగాహాల వాణిజ్య గృహాలపై అదాయం పన్ను అధికార్లు విన్న జరిపిన దాడుల్లో రు 9 లక్షల విలువగల డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు.

ఈ పరిశోధనలలో గణనీయమయిన మొత్తాలలో పన్ను చెల్లింపుల కేసులను పట్టుకున్నట్లు ఇంటిలిజెన్సు విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఆర్. యస్ మూర్తి విన్న రాత్రి సమాచార విలేకరులకి తెలియజేశారు.

వాణిజ్యంపై రు. 8 లక్షలు పెట్టబడి పెట్టినట్లు, తక్కిన మొత్తంవనతి గృహాలలో లభించినట్లు తెలిపారు

"ఎట్టి పరిస్థితుల్లోనైనా అలీన ఉద్యమం సూత్రాలు, పవిత్రతను కొనసాగించాలి"

ఆఫ్ఘనిస్తాన్ అధ్యక్షుడు మహమ్మద్ దావూద్ విజ్ఞప్తి

కొలంబో, ఆగస్టు 17

ఎట్టి పరిస్థితులలో నయినా అలీన ఉద్యమ సూత్రాలను, పవిత్రతనుకొనసాగించి బలంగా ఆఫ్ఘనిస్తాన్ అధ్యక్షుడు మహమ్మదీ దావూదీ విన్న అలీన దేశాలకు విజ్ఞప్తి చేశారు.

శిఖరాగ్ర సమావేశం సాధారణ చర్చలలో పాల్గొంటూ అంతర్జాతీయ పరిణామాలలో మార్పు తెచ్చడానికి అలీన ఉద్యమం కట్టుబడి వుందన్న విషయంలో ఎట్టి సందేహం లేదని ఆయన అన్నారు అయితే సూత్రాలను భంగం పెట్టరాదన్నారు అలీనతకు బెల్లిగేరీ ప్రామాణికం యింకా సంయుక్తంగానే వుంది ఈ ప్రామాణికాన్ని పరిపన్నం చేయకుండా చూచే బాధ్యత ఈ ఉద్యమంపై వుందని ఆయన పేర్కొన్నారు.

సయోధ్య వాదం వర్తమాన దేశాలకు పెద్ద ముప్పుగా తయారైంది దక్షిణాఫ్రికా రొడీషియా ఇరాక్‌లో పరిస్థితి వలసవాద కూటమిని స్థిరం చేయడానికి యత్నం ఆఫ్రికా, ఎన్నరూపియా పశ్చిమాసియా కేకే కకుండా ప్రపంచ శాంతికి కూడా మరో తీవ్రమైన ప్రమాదంగా పరిణమించిందన్నారు.



పాలస్తీనా దక్షిణాఫ్రికా రొడీషియా ఇతర దేశాల ప్రజావళి జరుపుకున్న విముక్తిపోరాటాలకు ఆఫ్ఘనిస్తాన్ పూర్తి తోడ్పాటు నుప్రకటిస్తూ సయోధ్యవాదం వల్ల పుచ్చుకుపుకున్న సువ్వసు అలీన దేశాల మధ్య ఐక్యత, సంఘీభావం, సహకార సరళి ద్వారానే ఎదురొక్కగలమని ఆయన పేర్కొన్నారు.

సయోధ్యవాదాన్ని కత్తులు నృత్యించిన అడ్డంకులవల్ల, అలీనదేశాల మధ్యగల విభేదాలవల్ల అది అంతగులవైన విషయం కాదని ఆయన గుర్తించారు అయితే ఈ అవరోధాలను అధిగమించాల్సి వుందన్నారు.

సూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ

నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేయటం వర్తమాన దేశాలకు తప్పని సరైన అంశం. అలీన దేశాలమధ్య సంఘీభావం, సహకారం ఈ దిశగా ఆదర్శాత్మక చర్యలని, వీటిని తృతీయ ప్రపంచానికి ఆ తర్వాత యితర దేశాలకు విస్తరించాలని ఆయన వివరించారు.

అలానే ఐరోపా పశ్చిమదేశాలు అనుసరిస్తున్న ఒప్పందాల అమలును సమీక్షించడంకూడా అంతే ప్రాధాన్యత కలిగి వుంది అలీన దేశాల సంబంధాలపై యితర దేశాలతో చేసుకున్న ఒప్పందాలు మృతప్రాయంగా మారిపోరాదన్నారు.

అలీన ఉద్యమంలోనే పెట్రో - డాలర్లు

సూనె సంపన్న దేశాలకు ఘనా విజ్ఞప్తి

కొలంబో, ఆగస్టు 17

తమవద్దగల మిగులు పెట్రో డాలర్లను అలీన దేశాలకు మళ్ళించాలని నూనె సంపన్న దేశాలను నేడు అలీన శిఖరాగ్ర సభలో ఘనా ప్రతినిధివర్గ నాయకుడు ఫెల్లి విజ్ఞప్తి చేశారు.

అలీన ఉద్యమంలోని పేద దేశాలపై ద్రవ్యోల్బణ ప్రభావాన్ని తగ్గించేందుకు ఇది అవసరమని ఆయన అన్నారు.

పెట్రోడాలర్లను అభివృద్ధి చెందిన దేశాలలో పెట్టుబడి పెట్టడం మూలంగా డివిడెండ్లకు మించి లాభాలు రావచ్చు కానీ అలీన దేశాలలోని ప్రజల సంక్షేమం దృష్ట్యా తమ దృక్పథాన్ని మార్చుకోవాలని ఆయన అన్నారు.

నూనె దర హెచ్చింపువల్ల అభివృద్ధి చెందిన దేశాలకు నష్టమేమీ జరగలేదు కానీ ఆర్థిక దేశాలు, పేదదేశాలమధ్య వ్యత్యాసం మరింత పెరిగిందన్నారు.

అలీన ఉద్యమం కీలక పాత్రపై ఉత్తర కొరియా ప్రకటన

కొలంబో, ఆగస్టు 17

సామ్రాజ్యవాదం, వలసవాద, జాత్యహంకారాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలలో అలీన ఉద్యమం మహత్తరమైన కీలక పాత్ర వహిస్తూనే వుందని ఉత్తర కొరియా నేడు ప్రకటించింది. అలీన శిఖరాగ్ర సమావేశంలో అది పాల్గొనడం యిదే ప్రథమం

ప్రధాని పాక్ సుంగ్ చుల్ తన దేశ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు హిందూమహాసముద్రాన్ని శాంతిమండలంగా వుంచేందుకై తీరస్థదేశాలు జరుపుతున్న పోరాటంవల్ల ఉత్తరకొరియా సుదృఢ సంఘీభావాన్ని ఆయన వ్యక్తంచేశారు

విదేశీ బహుళజాతి కంపెనీలు అలీన దేశాలలోని వనరులు, ఆర్థికసంస్థలపై పెత్తనంచేయడాన్ని అలీన ఉద్యమం అనుమతించరాదని ఆయన అన్నారు.

కొరియాలో మరో యుద్ధం తెచ్చిపెట్టి దాని పునరేకీకరణను ఛిన్నభిన్నం చేయడానికి సామ్రాజ్యవాదులు కుటిల యత్నాలను భగ్నం చేసే నిష్పక్షపాత్యాచరణను రూపొందించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

అంధ్రప్రాంతంలో కొత్తరాతియుగంనాటి చారిత్రక పనిముట్లు ప్రప్రథమంగా లభ్యం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ ఆగస్టు 7

ఆంధ్ర ప్రాంతంలో కొత్త రాతి యుగం కాలం నాటి చారిత్రక పనిముట్లు ప్రప్రథమంగా బయల్పడ్డాయి.

విజయవాడ పురాతత్వశాఖ పరిశోధనలో గుంటూరు జిల్లా జొన్నలగడ్డ గ్రామం వద్ద యిటీవల కొన్ని చారిత్రక పనిముట్లు, అవశేషాలు బయల్పడ్డాయి, రాతి గొడ్డళ్లు ఉలులు, బాణీపెలు, అ కాలంనాటి మృణ్మయ పాత్ర భాగాలు లభించాయి

గుంటూరు, నర్సరావుపేట రోడ్డులో నర్సరావుపేటకు మూడు కిలోమీటర్ల యావలగల జొన్నలగడ్డ గ్రామపు 'మాలపల్లి "వద్ద ఒక పాటిమట్టిదిబ్బలో యీ అవశేషాలు లభించాయి. మూడు ఎకరాల స్థలంలో ఏడడుగుల ఎత్తునవున్న ఈదిబ్బను ప్రస్తుతం కేవలంఒట్టి త్రవ్వకానికి ఉపయోగిస్తున్నారు. ఇప్పటికి 15 చోట్ల పెద్ద గోతులు పెట్టారు

ఆంధ్రప్రాంతంలో కొత్తరాతియుగపు సంస్కృతి వ్యాపించినట్లు యీపరిశోధన వెల్లడిస్తున్నది మెదక్‌జిల్లా "పికిలిహోలు" గ్రామంవద్ద 1916 లో కొత్త రాతి యుగపు అవశేషాలు లభించాయి. రెండు దశాబ్దాల అనంతరం కొత్త రాతి యుగపు అవశేషాలు ఆంధ్ర ప్రదేశ్‌లో వెల్వడటం దాదాపుగా యిదే ప్రథమం.

కొత్త రాతియుగపు సంస్కృతి ఆంధ్ర ప్రాంతంలో వ్యాప్తి అందిన విశేషాల పరిశోధించటానికి మిగిలిన రాతియుగపు సంస్కృతులతో ఈప్రాంత సంస్కృతులకుగల సంబంధం మొదలైనవాటి పరిశీలార్థం ఈ స్థలాన్ని పురాతత్వశాఖ త్వరలో పరిశోధనను ప్రారంభించ నున్నది. ఆంధ్ర విశ్వవిద్యాలయ పురాతత్వ విభాగం ఈ పరిశోధనపట్ల విశేష ఆసక్తిని ప్రదర్శిస్తున్నది.

ఆంధ్రప్రాంతంలోని కొత్త రాతి యుగ కాలమానవులిగూర్చి, సంస్కృతిని గూర్చి ఈ పరిశోధన విశేష వెలుగును ప్రసరింపజేయగలదని భావించబడుతున్నది

రాష్ట్ర పురాతత్వశాఖ నేతృత్వంలో ఆ సి స్టెంట్ డైరెక్టర్ శ్రీ పి. ఆర్. మూర్తి, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీ డి. యల్. యన్ శాస్త్రి దీనిని వెలుగులోకి తెచ్చారు.

ఫిలిప్పైన్స్ భూకంపంలో 1000 మంది మృతి

మనీలా, ఆగస్టు 17

ఫిలిప్పైన్స్ దక్షిణప్రాంతంలో సెబెల్లె నాయకాలమునపంభవించిన తీవ్రభూకంపంలో దాదాపు వేయిమంది మరణించారని అధికార వర్గాలద్వారా తెలుస్తుంది.

నందలాది మంది గాయపడ్డారు. దాదాపు 10వేల మంది ప్రజలు నిర్వాసితులయ్యారు

మొదటనివోదీని దక్షణకోస్తాకు దూరంగావున్న సిందుగాలలో భూప్రకంపన కేంద్రం వున్నట్లు తెలుస్తున్నది. ఈదీవినోసెదాదాపు 400 మంది మరణించారు.

మృతుల సంఖ్య ఇంకా అధికంగానే వుండవచ్చునని సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్న సోకాదధికారి తెలియచేశారు.

ఇటీవలికాలంలో ఫిలిప్పైన్స్‌లో ఇంతపెద్ద భూకంపం సంభవించలేదు.

విదేశీ వాణిజ్యంలో పురోభివృద్ధి

న్యూఢిల్లీ, ఆగస్టు 17

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో విదేశీ వాణిజ్యం పురోగామిగా ఉందని, ఎగుమతి, దిగుమతుల సమయంలో ప్రస్తుత పరిస్థితి కొనసాగినట్లయితే వాణిజ్యంలో ఎగుమతి దిగుమతుల మధ్యనున్న అంతరం చాలా వరకు తగ్గిపోతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

ఏప్రిల్, జూన్ మాసాలలో 30 శాతం ఎగుమతులు పెరగగా, 13 8 శాతం దిగుమతులు తగ్గిపోయాయి ఈ పరిస్థితి ఇలాగే కొనసాగినట్లయితే ఈ సంవత్సరాంతానికి ఎగుమతులు రు 4,000కోట్లకు చేరకోవచ్చు ఇది గత సంవత్సరం కంటే 1[illegible] శాతం అధికం దిగుమతులు అంతకు తగ్గే యూ[illegible] నడుస్తున్నాయి

అదనంగా గంటపాటు రాజ్యసభ సమావేశాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 17

సభాకార్యక్రమాల నిర్వహణకు ప్రతిరోజు అదనంగా ఒక గంటపాటు రాజ్యసభ సమావేశం పొడిగించారు.

సభాకార్యక్రమాల వరహా సంయం ఈ నిర్ణయం చేసిందని రాజ్యసభ డిప్యూటి చైర్మన్ శ్రీ గౌరీముర హరి తెలియజేశారు

ప్రస్తుతం సాయంత్రం 5 గంటలకు ముగుస్తున్న సభ సమావేశాలు ఇకనుండి ఆరు గంటలవరకు జరుగుతాయి

గబన్ అధ్యక్షునికి రాష్ట్రపతి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ ఆగస్టు 17

గబన్ రిపబ్లిక్ జాతీయ దినోత్సవం సందర్భంగా అధ్యక్షుడు దాగో బాంగ్రాకు శ్రీ వి. వి. గిరి అభినందనలు తెలుపుతూ ఒక సందేశం పంపారు

విశాలాంధ్ర

1976 ఆగస్టు 18 బుధవారం

బంగ్లాదేశ్ అనుచిత వైఖరి

గత ఆగస్టు 15 న బంగబంధు షేక్ ముజిబుర్ రహ్మాన్ దారుణ హత్య దరిమిలా భారత్ - బంగ్లా సంబంధాలలో పొడ సూపిన వైమనస్యాలు తీవ్రతరమయేందుకు దోహదం చేస్తున్న ఢాకా ప్రభుత్వాధినేతల వైఖరి యిటీవల మరింత ఆందోళన కరంగా తయారైంది.

సరిహద్దు ప్రాంతాలలో స్మగ్లింగ్ నిరోధానికి సంబంధించి గత సంవత్సరం చివరిన భారత్ తీసుకొన్న కొన్ని చర్యలను గోరంతలు కొండంతలు చేసి బంగ్లాలో అదివరకు కొంత కాలం నుండి సాగుతున్న భారత్ వ్యతిరేక ప్రచారం ఉధృతం చేయడం జరిగింది. అలాగే బంగ్లా - భారత్ ప్రధానుల మధ్య 1974 లో గంగానదీ జలాల పంపిణీ విషయమై కుదిరిన ఒప్పందం మేరకు భారత్ నిర్మించిన ఫరక్కా- బ్యారేజిని ఢాకా ప్రస్తుత పాలకులు వివాదగ్రస్తంగా తయారు చేశారు. ఏతావాతా ఉభయదేశాల మధ్య సాధారణ, స్నేహ సంబంధాల పునరుద్ధరణ ప్రయత్నాలకు విఘాతం కలిగించే ఎలాంటి ఘటనలు జరుగనియడం అనుమతించ కూడదని కుదిరిన అవగాహనకు భిన్నంగా బంగ్లాలో భారత వ్యతిరేక ప్రచారం కొనసాగడం విచారకరం.

తరుగు మాసాల్లో కలకత్తా రేవులో రాక పోకలకు అంత రాయం కలుగకుండా గంగానదీ జలాలను ఫరక్కా- బ్యారేజ ద్వారా మళ్ళించే ఏర్పాట్ల విషయం బంగ్లాదేశ్ అవతరణకు ముందునుండి చాలా కాలంగా భారత-పాకిస్తాన్‌ల మధ్య చర్చ నీయాంశంగావుంది. బంగ్లాలో వ్యవసాయ ప్రయోజనాలు, ఇరిగేషన్ సౌకర్యాలకు నష్టం వాటిల్లకుండా గంగాజలాలను ఉభయ దేశాలు వినియోగం చేసుకోడానికి వీలున్నదని సాంకేతిక పరిశీలన మీదట తేలిన తర్వాతనే ఫరక్కా- బ్యారేజ నిర్మాణంపై ఒప్పందం కుదిరింది. ఈ మేరకు భారత్ ఎంతో ధనం వెచ్చించి నిర్మాణాన్ని చేబట్టింది.

కాగా ఈ విషయమై బంగ్లా ప్రభుత్వం నిరుడు మడత పేచీ పెట్టడంతో అదొక సమస్యగా తయారైంది. తరుగు మాసాల్లో బంగ్లా ప్రయోజనాలు దెబ్బతినకుండా భారత్ కు నీరు మళ్ళింపు విషయమై తిరిగి సాంకేతిక, రాజకీయ స్థాయి చర్చలు జరగాలని భావించడం జరిగింది. గత ఏడాది బంగ్లా అధ్యక్షుని ప్రత్యేకదూత అబ్దుల్ సత్తార్ ఢిల్లీ వచ్చినపుడు, తిరిగి యీ జూన్‌లో మన విదేశాంగ విధాన నిర్ణాయక సంఘం అధ్యక్షులు శ్రీ జి. పార్థసారథి నాయకత్వాన భారత ప్రతినిధి వర్గం ఢాకాపర్యటన సందర్భంగానూ ఫరక్కా, సరిహద్దు పరిస్థితి వగైరా అంశాలపై అంగీకారం కుదిరింది. ఇదివరకు తరుగు మాసాలకే పరిమితమైన నీటి మళ్ళింపు సమస్యను ఏడాది పొడుగునా అన్ని సీజన్లకు విస్తరించి మొత్తం సమస్యను బంగ్లా తిరగదోడటం ఏ విధంగా చూచినా పూర్తిగా అనుచిత వైఖరి.

పై రెండు సందర్భాల్లోనూ కుదిరిన అవగాహనకు భిన్నంగా బంగ్లాలో భారత్ వ్యతిరేక ప్రచారం కొనసాగడంవల్ల పరస్పరం ఆమోదయోగ్యమైన పద్ధతుల్లో పరిష్కారానికి జరిగే యత్నాలకు అవరోధం వాటిల్లుతుంది. ద్వైపాక్షిక స్వభావం కలిగిన యిలాంటి సమస్యలను బహుళ పక్ష సమస్యగా అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించడం మరింత శోచనీయం. కొలంబోలో ప్రస్తుతం జరుగుతున్న అలీన దేశాల శిఖరాగ్రసభ రాజకీయ కమిటీలో బంగ్లా ప్రతినిధి ప్రసంగం ఈ ధోరణిలో సాగడం విచారకరం.

ఇరుగు పొరుగు దేశాలతో మైత్రీ సత్సంబంధాలకై భారత్ నిరంతర కృషి చేస్తోంది. దీని ఫలితమే యిటీవల పాకిస్తాన్, చైనాలతో సాధారణ సంబంధాల పునరుద్ధరణ. కాగా బంగ్లాతో భారత్‌కున్న ప్రత్యేక స్నేహ, సంఘీభావ పూర్వ రంగంలో యీ రెండు దేశాల మధ్య వున్న సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవడం అసాధ్యమేమీ కాదు. అదే భారత్ అనుసరిస్తున్న వైఖరి దానికి తగు రీతిలో బంగ్లాదేశ్ సైతం వ్యవహరించినప్పుడు మాత్రమే యీ లక్ష్యం సత్వర సుసాధ్యం.

రు. 10 లక్షల గుప్త ధనం వెలికితీత

కాకినాడ, ఆగస్టు 16

కాకినాడ రేంజి అదాయపుపన్ను అధికారులు శ్రీ అబీ వి ఎ కర్మ, ఏ ఎస్ లక్ష్మణాచార్యులు పశ్చిమ గోదావరిజిల్లా పెనుగొండ పురపాలకమండలిలో నలుగురి నివాస భవనాలపై దాడిచేసి రు 10 లక్షల విలువగల బంగారం వెండి, నగదు, అదనపర గుప్త ధనాన్ని బైటకు తీశారు

ఈనెల 12 వ తేదీ ఒక్కరోజునే యీ దాడులు చేశారు. ఆ నలుగురిలో ముగ్గురు వడ్డీ వ్యాపారులు

ఈ దాడులు కాకినాడ ఇన్‌కంటాక్స్ ఇన్‌స్పెక్టింగ్ అసిస్టెంటు కమిషనర్ శ్రీ టి ఎస్ రావు ఎర్యదేశ్యతలో జరిగాయి. 12 వ తేదీన యిక్కడికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ఇన్‌కంటాక్స్ శాఖాధికారి శ్రీ కె. రామారావు ఎన్ను చెల్లింపుదారులలో మంచి మార్పు వచ్చింది అని, యిప్పటికీ తమ కార్యకలాపాలు పైబడపడని భ్రమ పడే వారిని తీవ్రంగా హెచ్చరించారు

కోస్తా జిల్లాలకు చెందిన కిష్టిషన్ రేంజి. కాకినాడలోని దాని హెడ్ క్వార్టర్స్ రు. 20 లక్షల విలువ గల 7 భవనాలను ఎత్తివేసి చేస్తూ ఉత్తర్వు లిచ్చినట్లు (వి. వి)

కొరియా సమస్యపై కమ్యూనిస్టు వర్ధమాన దేశాల విజ్ఞప్తి

ఐ. రా. స లో

బి రా స ఆగస్టు 17

కొరియాకు వ్యతిరేకంగా అన్ని విధాలైన బహిష్కారాలను అంతం చేసి, దక్షిణ కొరియానుండి అణ్వాయుధాలను తక్షణం ఉపసంహరించాలని 21 కమ్యూనిస్టు వర్ధమాన దేశాలు విన్న జనరల్ అసెంబ్లీలో డిమాండ్ చేశాయి

ఐక్యరాజ్యసమితి 21 వ సాధారణ సభ ప్రారంభం కానున్న వచ్చే అసెంబ్లీ సమావేశం ఎత్తెండాలో కొరియా సమస్యను సంబంధించిన అంశాన్ని చేర్చాలనిదిగా ఎజెండా కార్యదర్శి కర్ట్ వాల్డ్‌హెయిమ్ విజ్ఞప్తి చేశాయి

ధనిక దేశాలతో సంబంధాలకు సమిష్టి వ్యూహం

అల్జీరియా అధ్యక్షుడు హారీ బౌమెదిన్ విజ్ఞప్తి

కొలంబో, ఆగస్టు 17

పారిశ్రామికవంతమైన దేశాలతో అలీన దేశాల సంబంధాలకు సంబంధించి ఒక సమిష్టి వ్యూహాన్ని, సమన్వయ కార్యాచరణను రూపొందించుకోవాలని అల్జీరియా అధ్యక్షులు బౌమెదిన్ నిన్న అలీన దేశాల శిఖరాగ్ర మహాసభకు విజ్ఞప్తి చేశారు.

సదస్సు నిర్వహణ చేస్తున్న అధ్యక్షుడు బండారనాయకే మహాసభకు ఒక వివేదిక సమర్పిస్తూ ఆయన ఈ విజ్ఞప్తి చేశారు.

అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరిస్థితిని సమీక్షిస్తూ అలీన సూత్రాన్ని నీరు గార్చేందుకు, వియత్నామీయులకు వ్యతిరేకంగా వియత్నామీయులను, అరబ్‌లకు వ్యతిరేకంగా అరబ్‌లను ఆఫ్రికన్‌లకు వ్యతిరేకంగా ఆఫ్రికన్‌లను ప్రయోగించుకోడానికి ప్రయత్నించే సామ్రాజ్యవాదుల కుట్రల వల్ల అలీన ఉద్యమ నాయకత్వం అప్రమత్తతతో వుండాలని బౌమెదిన హెచ్చరించారు.

అలీన దేశాలు కోరుకుంటున్న నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ ఆర్థికవ్యవస్థ సుస్థిరంగా ఉండటం అవసరమని, ధనిక, పేద దేశాల న్యాయమైన ప్రయోజనాలను కాపాడేందుకు ఏకైక మార్గమని బౌమెదిన్ అన్నారు.

అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలకు సంబంధించి ఎటువంటి వాస్తవ మార్పులనయినా బాయిదా వేయాలని పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు కోరుకుంటున్నాయని నైరోబీలో జరిగిన నార్డిక అర్థాండ్ మహాసభ ధృవీకరించింది.

స్వల్పమయిన మార్పులకంటే ముందుకు పోవడానికి వారికి యిష్టం లేదు అని ఆయన చెప్పారు.

అలీన ఉద్యమం తన లక్ష్యాలను విశదీకరించింది. దాని ప్రాతిపదికను విస్తృతం చేసుకుంది. కార్యక్రమాలను విస్తృతపరిచింది సభ్య దేశాలను పెంపొందించుకుంది అని ఆయన అన్నారు.

అల్జీర్స్‌లో జరిగిన నార్డిక శిఖరాగ్ర మహాసభ అనంతరం కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు అలీన ఉద్యమంలో చేరడం మన ఉద్యమ దార్శనికత, శక్తిని ధృవీకరిస్తున్నాయని ఆయన అన్నారు.

వారి పెత్తనాన్ని కాపాడుకునేందుకు సామ్రాజ్యవాదులు చేసే కుట్రలవల్ల అలీన ఉద్యమం ఎల్లప్పుడూ అప్రమత్తతతో మెలగాలని అల్జీరియా అధ్యక్షుడు హెచ్చరించారు.

అరబ్ ప్రజల న్యాయమైన కోర్కెలకు అలీన ఉద్యమ మద్దతును ఆయన పునరుద్ఘాటిస్తూ పశ్చిమాసియాలో శాంతి నెలకొనవలసిన అవసరముంది. ఆక్రమిత అరబ్ ప్రాంతాలనుండి ఇజ్రాయిలీ వైదొలగి పాలస్తీనా ప్రజల జాతీయ ఆశయాలను నెరవేర్చాలని బౌమెదిన్ చెప్పారు.

తగ్గిపోతున్న సామ్రాజ్యవాదుల పెత్తనం అదివక్రాలను కప్పిపుచ్చు కోవేందుకు మన ఉద్యమంలో చీలికలను సృష్టించ డానికి మన ఉద్యమంలోని సభ్యదేశాలమధ్య ఒకరిపై మరొకరికి ద్వేషం కల్పించడానికి సామ్రాజ్యవాదం అన్ని విధాలా ప్రయత్నిస్తున్నదని ఆయన హెచ్చరించారు.

కళ్యాణి రామా మైకా గని కార్మికుల విజయం

గూడూరు, ఆగస్టు 16

నెల్లూరుజిల్లా గూడూరులోని కళ్యాణి రామా మైకా గని కార్మికులను 32 మందిని ఏప్రిల్ 20 వ తేదీన తొలగించారు. ఈ విషయమై హైదరాబాదినుండి ఇటీవల ప్రాంతీయ లేబర్ కమిషనర్ ఇక్కడికివచ్చి వెళ్ళిందారు.

ఈ సందర్భంగా జరిగిన చర్చలలో కార్మికుల తరపున శ్రీయుతులు ఏ. ఏ. నుబ్బయ్య, జక్కుల అదిశేషయ్య, గని మేనేజ్‌మెంటు తరపున శ్రీ సీతారామ శాస్త్రి, శ్రీ వరదరాజన్ లు హాజరయ్యారు.

చర్చల అనంతరం అక్రమంగా తొలగించిన 32 మందిని తిరిగి పనిలోకి చేర్చుకుంటామని, విధింపబడిన పని దినాలు కట్టిస్తామని ఇరువర్గాల ఒప్పందంపై ప్రాంతీయ లేబర్ కమిషనర్ ఎదుట సంతకాలు జరిగాయి. విధింపబడిన కార్మికులను ఆగస్టు 9 వ తేదీ నుండి పనిలోనికి తీసుకున్నారు.

పై ఒప్పందంవల్ల గని లో పనిచేసే కార్మికులు సెంటరీ వద్దతి తొలగి శాశ్వత కార్మికులుగా గుర్తింపబడినారు.

కేంద్ర కార్మిక మంత్రికి మెమొరాండం

కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన మైకా కార్మికుల వేతనాలపై మైకాగనుల యజమానులు ఆంధ్ర హైకోర్టు ద్వారా సే అర్డరు తెచ్చారు కొత్తరేట్లు అమలుకాకోయే సందర్భంలో సంవత్సరాల తరబడి పని చేస్తున్న కార్మికులను నీకారామ శ్రమ పని మైకా గనుల యజమానులు రిట్రెంచ్ చేయ ప్రారంభించారు కనుక హైకోర్టు స్టేను ఎత్తివేయించాలని, అక్రమ తర్యలకు పాల్పడిన యజమానులపై తర్యలు తీసుకోవాలని కోరుతూ యిటీవల కేంద్ర కార్మిక మంత్రి నెల్లూరుకు వచ్చిన సందర్భంగా మెమొరాండం సమర్పించారు మెమొరాండం సమర్పించిన వారిలో ప్రదేశ్ మైకా లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సి వి సుబ్బయ్య సహాయ కార్యదర్శి శ్రీ జక్కుల అదిశేషయ్యలు ఉన్నారు.

మంత్రి జవాబిస్తూ ప్రభుత్వం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటరను నియమించి హైకోర్టు స్టే ఆర్డరును రద్దు చేయించి అక్రమ యాజమాన్యంపై తర్యలు తీసుకుంటామని హామీ యిచ్చారు (వి వి.)

స్వాగతోపన్యాసం చేస్తున్న శ్రీమతి గోపికాప్రసాద్ : వేదికపై శ్రీమతి వాసిరెడ్డి సీతాదేవి, డా॥ బెజవాడ గోపాలరెడ్డి ప్రభృతులను చిత్రంలో చూడొచ్చు.

జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా రచనలు

ఆంధ్రప్రదేశ్ రచయిత్రుల 8 వ మహాసభలో శ్రీమతి గోపికా ప్రసాద్ స్వాగతోపన్యాసం

[విశాలాంధ్ర విలేకరి]

ఖమ్మం, ఆగస్టు 17

జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా భాషా సాహిత్యాలను తీర్చిదిద్దగల రచనలను చేయాలనీ ఆరచనలు భారతదేశాన్ని ప్రతిబింబించాలనీ ఆగస్టు 8 9 తేదీలలో ఖమ్మంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రచయిత్రుల 8 వ మహాసభలో ఆహ్వాన సంఘ అధ్యక్షురాలు జిల్లా కలెక్టర్ పి వి ఆర్. కె ప్రసాద్ పత్నీ శ్రీమతి గోపికా ప్రసాద్ స్వాగతోపన్యాసం చేస్తూ రచయిత్రులను ఉద్బోధించారు

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో యీ మహాసభలు జరిగాయి.

సాంఘిక ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం, సమాజీకరణలను సంపూర్ణంగా సాధించడానికి జరిగే కృషిలో రచయిత్రులు పాల్గొనాలని ఆమె పిలుపు యిచ్చారు.

ఆంధ్ర కవిత్రయ్రవర్తిగా సాహితీ సమరాంగణ సార్వభౌముడుగా విఖ్యాతి గాంచిన యశోధనుడు శ్రీకృష్ణదేవరాయల పాదధూళిచే పవిత్రమైన పట్టణం ఖమ్మం అని, మునేరు నదీ పుణ్యజలాలచే పునీతమైన ఈ పట్టణంలో మహాకవి హరిభట్టు కవీంద్రుని పవిత్ర వాణి ప్రతిధ్వనించిందని ఆమె అన్నారు. రాజకీయంగా విజాతి విరోధక పరిపాలనలోనుండి తెలుగురాష్ట్రాన్ని విముక్తంచేసి ఏకీకరించిన "విశాలాంధ్ర" రాజ్యస్థాపనకు అమోఘమైన కృషి చేసిన మహామహులున్న మహా భూమి యిది తెలంగాణా విమోచన పోరాటానికి, విప్లవ సమీరణం అందించిన మహాకవుల జన్మ భూమిఅని శ్రీమతి గోపికాప్రసాద్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర సమగ్రతకు అవరోధాలైన అన్ని క్లిష్టపరిస్థితులను అధిగమించి సుస్థిరతనుసాధించుకున్న నేపథ్యంలో యీ మహాసభసమకూరుకోవడం ముదావహమైన విషయమని ఆమె చెప్పారు.

సమరాంగణంతోపాటు సాహిత్య సంగీత రంగాలలో తెలుగుజాతి శౌర్య, ధైర్యాలకు కీర్తి ప్రతిష్ఠకు వన్నెలు దిద్దిన రుద్రమ్మ, నాగమ్మ, మాంచాల, దొనమ్మ, మొల్ల, రంగనమ్మ, ముద్దుపళని మొదలు అధునిక సాహిత్యంలో ఎనలేని కృషి చేసిన అనేకమంది కవయిత్రులను, రచయిత్రులను ఆమె ప్రస్తావించారు.

స్వాతంత్ర్యానికిపూర్వంఅతదనాత యీ నాటి వరకు తెలుగు భాషా సౌకుమార్యం, సోయగం, సంస్కృతి సంప్రదాయాలు దాలవరకు మహిళా రచనల్లోనే జీవించి వున్నాయంటే అతిశయోక్తికాకాదనిశ్రీమతి గోపికా ప్రసాద్ అన్నారు

నేటి రచయిత్రుల కవితలు జాతి జనులు పాడుకునే మంత్రాలై జాతి దాదాలో ప్రతిధ్వనించాలనిని ఆశిస్తున్నానని ఆమె తన ప్రసంగాన్ని ముగించారు.

పరపతి విస్తరణకు రు. 170 కోట్లు

మంత్రి ముఖర్జీ వెలడి

కలకత్తా ఆగస్టు 17

దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో పరపతి సౌకర్యాలను విస్తరించడానికి సంవత్సరానికి రు 170 కోట్లు అవసరమని కేంద్ర బ్యాంకింగ్, రెవిన్యూశాఖ స్టేట్ మంత్రి శ్రీ ప్రణబ్‌కుమార్ ముఖర్జీ నిన్న యిక్కడ వెల్లడించారు.

విమానాశ్రయంలో పత్రికలవారితో మాట్లాడుతూ కో - ఆపరేటివ్‌ల ద్వారా రు. 115 కోట్లు లభిస్తుందని మిగిలిన రు. 55 కోట్లలో 2/3 వంతును రాష్ట్రప్రభుత్వాలకు రుణంగా కేంద్రం యిస్తుందని ఆయన అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో మూడింటికొకసారి దేశమంతటా దాదాపు 23 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ బ్యాంకుల పరిధిలో సరళీకరణ జరుగుతోంది. 3 నెల్లోనే వాటిలో ప్రతి ఒక్క బ్యాంకు 20 బ్రాంచీలను తెరవాలని ఆ బ్యాంకులకు తాను స్పష్టం చేసినట్లు ఆయన తెలిపారు.

ధరల పెరుగుదలకు ద్రవ్య సరఫరానే కారణంకాదు

ధరల పెరుగుదలకు ద్రవ్య సరఫరా మాత్రమే కారణం కాదని శ్రీ ముఖర్జీ వెల్లడించారు. పట్టు వ్యాపారం నిత్యావసర వస్తువుల కొరత కొంతమేరకు పెరిగిన ద్రవ్య సరఫరా కారణాలన్నారు.

160 లక్షల టన్నుల ఆహార ధాన్యాల పేరణ పరిధంగా ఉత్పత్తి దాదాపు లక్షకు రు. 1500 కోట్లు లభించిందని ఆయన చెప్పారు.

నాగార్జునసాగర్ కుడికాలువకు నీటి సరఫరాకై విజ్ఞప్తి

నరసరావుపేట, ఆగస్టు 17

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువకు నీటి సరఫరా తక్కువగా ఉన్నందున నరసరావుపేట, అద్దంకి తాలూకాల్లోని ఆయకట్టు దాదాపు దాదాపు ఇబ్బందులకు లోనవుతున్నారు. ముఖ్యంగా తంగేడుమల్లి రైతులు బాధలకు గురి అవుతున్నారు.

కుడి కాలువ పొడవు 12 వ మైలుకు దాటి సరఫరా జరగడంలేదు.

ఈ ప్రాంతంలో సుమారు 3 వేల ఎకరాల వరి దెబ్బతిన్నది.

ఈ విషయమై ఇంతవరకు నరసరావుపేట, అద్దంకి తాలూకాల రైతు సంఘాల తరపున శ్రీయుతులు విజయసారథిరెడ్డి, వి కోటేశ్వరరావు ఇంజనీర్ల వద్దకు వెళ్ళి విజ్ఞప్తి చేశారు. ఇంతవరకు ఎటువంటి తర్యలు తీసుకోలేదు కనుక పై అధికారులనుండుకొని తర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు (వి.వి.)

వేతనస్కేళ్ళ పెంపుకై విజ్ఞప్తి

ఆంధ్రా జూనియర్ ఇంజనీర్స్ అసోసియేషన్‌చే

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, ఆగస్టు 17

పేకన స్కేళ్ళను రెండో అవ్ రీవిఇంజనీర్స్ సూచనల ప్రకారం వెంటనే అప్‌గ్రేడ్ చేయాలని ఆంధ్ర జూనియర్ ఇంజనీర్స్ అసోసియేషన్ యీ నెల 14న విజ్ఞప్తి చేసింది.

దాదాపు రెండు వేలమంది సభ్యులు గల అసోసియేషన్ వార్షిక సమావేశం యీ నెల 14 న జరిగింది

అత్యవర ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధం చేయాలని కోరింది. ప్రస్తుతం ఇస్తున్న ప్రమోషన్‌లను తెలంగాణాఆంధ్ర ప్రాంతపరికై గాక 6 జోన్‌ల ప్రాతిపదికపై చేయాలని రాష్ట్రపతి ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని కోరింది.

ఆల్ ఇండియా సర్వీసెస్ ఆఫ్ ఇంజనీర్స్ ఏర్పడి మన్నందున జూనియర్ ఇంజనీర్స్ కాడర్‌ను అసిస్టెంటుఇంజనీర్లుగా అసిస్టెంట్ ఇంజనీరు కాడరును అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్‌గా మార్చు చేయాలనివిజ్ఞప్తిచేసింది. ఇందువల్ల ప్రభుత్వానికి ఏలాంటి భారం వుండబోదన్నారు.

మారిన అధ్యక్షులుగా శ్రీ జి యస్. రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ కనకాచలం, శ్రీ కె. వి. రమణయ్య, శ్రీ యస్. ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వై. శ్రీహరి, కోశాధికారిగా శ్రీ పి హెచ్. గౌతమేశ్వర రావులు ఎన్నికయ్యారు.

సుహార్తోకు రాష్ట్రపతి ప్రభృతుల శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, ఆగస్టు 16

ఇండోనీషియా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అధ్యక్షులు సుహార్తో, విదేశాంగ మంత్రి ఆదమ్‌మాలిక్‌కు రాష్ట్రపతి శ్రీ వళ్ళత్తోల్ అలీఅహ్మద్, ప్రధాని శ్రీమతిగాంధీ విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చవన్‌లు శుభాకాంక్షలు తెలుపుతూ సందేశాలు పంపారు.

మధుర రిఫైనరీస్ వల్ల యమునాజలాలు కలుషితం

కారుండా చర్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 16

యమునానదిలోకి మథుర మానేరు శుద్ధి కర్మాగారం విడుదలచేసే వ్యర్థ పదార్థాలతో నదీ జలాలు కాలుష్యం కాకుండా శుద్ధి చేయడం జరుగుతుందని రేపు రాజ్యసభలో పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ కెడి. ఎ. అన్సారీ తెలియజేశారు.

శ్రీ హర్షదేవ్ మాలవ్యా కదిపడంలకు సమాధానం చెబుతూ అలా శుద్ధి చేయడానికి అవసరమయిన సాంకేతికపరిజ్ఞానం దేశంలో వుందని, పనిలోకి పదిలే వ్యర్థ పదార్థాల వలన ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకుండా తర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు.

కార్మాగారం నుండి విడుదల అయ్యే సల్ఫర్స్ డైయాక్సైడు ఆ ప్రాంతంలోని పాలరాతి కట్టడాలను దెబ్బ తీస్తాయని శ్రీ మాలవ్యా మంత్రి దృష్టికి తీసుకొనిరాగా నిర్వహించబడుతున్న మానెరుద్ధి కర్మాగారం ఈ విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటుందని అన్నారు.

కాలుష్య సమస్యపై నిపుణుల కమిటీ పరిశీలన జరుపుతున్నదని, కమిటీ తన నివేదికను 8నుండి 10నెలల లోపల సమర్పించగలదని తెలిపారు.

దారిద్ర్యకట్టడాలు, పరిరక్షణను దృష్టిలో వుంచుకొని ఈవ్యర్థ పదార్థాల కేంద్రీకరణ ఏ మేరకు అనుమతించవచ్చునో అన్న విషయాన్ని నిర్ణయించడానికి ఇటలీ ప్రభుత్వరంగ సంస్థ సెన్నెకో పేపరును కూడా తీసుకోవడం జరిగిందని తెలిపారు.

ఈ సంస్థ మూడు దశల్లో నివేదికను అందచేస్తుందని, తుది నివేదిక వచ్చే అక్టోబర్‌లో అందచేస్తుందని తెల్పారు.

మానెరుద్ధి కర్మాగారం వలన జరిగే కాలుష్యాన్ని గురించి ప్రభుత్వం అత్యంత జాగ్రత్త తీసుకుంటుందని ఆయన సభకు హామీ ఇచ్చారు.

కళాఖండాల దొంగరవాణా నిరోధానికి అమెరికాతో ఒప్పందం

—రాజ్యసభలో విద్యామంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 16

పురాతన వస్తువులు, కళాఖండాల దొంగ రవాణాను అరికట్టుటకు, తీసుకొనిపోయిన వాటిని తిరిగి తెప్పించుటకు భారత్ అమెరికాలమధ్య ద్విసంవత్సరపు ఒప్పందం చేసుకొనడానికి గల అవకాశాలను పరిశీలిస్తున్నట్లు విద్యాశాఖ మంత్రి శ్రీ నూరుల్ హసన్ నేడు రాజ్యసభలో తెలియచేశారు.

పురాతనవస్తువులు, కళాకండాలకు 1976 (సవరణ) బిల్లుపై జరిగిన చర్చకు ఆయన సమాధానం చెబుతూ ఇంతవరకు కళాఖండాల పరిరక్షణకు తీసుకొన్న తర్యలు తగినంతగా లేవని అంగీకరిస్తూ, వనరులులభ్యమవుతుండడాన్ని బట్టి ఈ దిశగా ప్రభుత్వం త్వరితమైన తర్యలు తీసుకుంటుందని తెల్పారు.

బిల్లుకు ఎకగ్రీవంగా వచ్చిన తోడ్పాటుకు హర్షం తెలియచ్చుతూ భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజల్లో అనుక్షణవృద్ధి చేందుకు, అనంతకాలం వున్న వస్తువులను కళాఖండాలను భద్రపరచే తన సంకల్పాన్ని కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.

క్రితం సంవత్సరం భారత పురావస్తు శాఖ ఒక స్మారక స్తూపాన్ని పరిశుభ్రపరచి, రూపం చెడకుండా చూడేందుకు అనేక మంది విద్యార్థులను ఆహ్వానించిందని తెలిపారు. అందువలన గణనీయమైన పరిణామాలు లభించాయని అన్నారు

జాతీయ మ్యూజియం కూడా ఒక పత్ర శాఖను ఏర్పాటు చేసిందని, భారతదేశసాంస్కృతిక వారసత్వాన్ని గురించి ప్రజలకు తెలియచెప్పేందుకు ఒక సంచార శకటాన్ని కూడా మ్యూజియం పేకరించిందని తెలిపారు.

ఈ బిల్లులోని అంశాలను గురించి విస్తృతంగా ప్రచారం చేయాల్సి వుందని సభ్యుల సూచనతో ఆయన అంగీకరిస్తూ ఈ విషయంలో సమాచార, బ్రాడ్ కాస్టింగ్ శాఖతో సంప్రదించి, అవసరమైన తర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

పురాతన వస్తువులను, కళా ఖండాలను దొంగిలించడాన్ని నిరోధించుటకు ఇంతవరకు తీసుకొన్న తర్యలను వివరిస్తూ గత సంవత్సరాల్లో 3 వేల మంది మాన్యుమెంటు అథెంటెంట్సును నియమించడం జరిగిందని, విడివిడిగా వున్న శిల్పాలను ఒకచోట పెట్టుటకు వీలుగా పెద్దు బిల్డింగు నిర్మించడం జరిగిందని తెల్పారు.

భారత పురావస్తుశాఖ దక్షిణభారతంలో దేవాలయాలను సర్వేచేయడం పూర్తిచేసిందని తెల్పారు.

మధుర నూనెశుద్ధి కర్మాగారం నిర్మించక ముందే ఆప్రాంతంలో ఏమైనా కళాఖండాలు లభ్యం కాగలవేమో తెలుసుకొనేందుకు త్రవ్వకాలు జరిపించే అవకాశాన్నిపరిశీలించగలని అన్నారు.

గత జూన్‌లో జరిగిన అర్జెంట్ స్థానే ప్రవేశపెట్టబడిన పురాతన వస్తువులు, కళాఖండాల (సవరణ) బిల్లుపై పక్ష అమోదించింది.

ఇటీవల విజయవాడ రోటరీ ఆడిటోరియంలో రాజశేఖర అర్జీ థియేటర్ వారు తమ వార్షికోత్సవం సందర్భంగా 'రక్తజ్వాల' నాటకం ప్రదర్శించారు.

ప్రదర్శనకుముందు యీనాటక రచయిత, దర్శకుడు శ్రీ శంకరశెట్టి వెంకట్రావును గురించి కొందరు మాట్లాడిన దాన్నిబట్టి, ప్రదర్శనకు ఆయన వదిన 'పాట్లు' గురించి ప్రదర్శనకు ముందు ఆయనే ముద్రవేసిన దాన్నిబట్టి ఆయనకు ఎంత తపన, అనుభవం ఆవేదన (రచన, నాటకాలు వేయడం, వేయించడం వల్ల) పుందో బోధపడుతుంది. 'రక్తజ్వాల'లో పాత్రల రూపకల్పన, శిల్పం, నాటకీకరణ దృష్ట్యా యీ కథాన్ని అభినందించాల్సిన పనిలేదు అభినందించవచ్చు. కాపీ పన్నివేళల్లో సంభాషణల్లో రక్తం పవిత్రత కన్న, రసికత్వం 'రంజు' ఎక్కువై అ 'జ్వాల'లో జగుప్స కీలల వికారం రూపం సాక్షాత్కరిస్తోంది స్పష్టమైన అర్థపరత లేకపోగా, వున్న భావాలు వైతం ఆకిల్లో కలకలా రావం చేసి, ప్రేక్షకుల్లో గందరగోళం; గగుర్పాటు కలిగిస్తాయి.

ప్రదర్శనరీత్యా చూస్తే రచయితే (వెంకట్రావుయ్యగా శెఎగోకర్మ, (క్రొదుకుగు) నటనను భవాన్ని అవసరానికిమించి కొంచెం ఎక్కువగానే ప్రదర్శించినా, నవ్వు పుట్టే పటంకోసం (రచయిత) అసభ్యతను ఎంతగా చేసుకున్న సుబ్బిశెట్టి 'ఆడంగి' పాత్రలలో 'పాఎం' మర్లెల రాజగోపాల్, రాము న్యాయంగానే నటించినా, మొత్తం మీద నడుచు తిడుగుతూ, ఎడుతూ ఎడుతూ మూడు గంటలపైగా ప్రేక్షకుల (బహుశా తప్పని సరైవున్నారేమో) ఓర్పును పరీక్షించింది. కవినం (ప్రాథమిక పాత్ర మైన (నాటకాల్లో) పరిధాల నేకరణలోను లోపం

అనుభవం పండినా, తపన నిండినా —

జుగుప్సజాలు విదిలించిన 'రక్తజ్వాల'

నవ్వుపుట్టిస్తే ఏలాచేస్తుంది; ఈ పరిస్థితిలో ప్రదర్శన దార్యత వహించి బాధలు పడిన శ్రీ శంకరశెట్టి దర్శకత్వ సామర్థ్యం కనిపెట్టడం తగునా: ఏమైనా వీరిదోక కొత్త 'న్యూ లేనెమో' అనిపిస్తుంది అర్థం వర్థం లేని యీ(వి) రక్తాల పూనిరోంచి పీరికెన్నా బైటపడి, రక్తం ఎర్రతనను, త్యాగాన్ని దాన పేనుకనున్న ప్రజా జీవితాన్ని అర్థం చేసుకుని, కామమ్మ, కామమ్మ కథ తో 'రక్తం'లో పూసిరి పొయ్యేట్టనే భ్రమలు వదిలి, జీవితాన్ని జీవితంగా చూపించే కళాత్మక విలువలు పెంచే ప్రయత్నాలు చేస్తారని ఆశిద్దాం. అలాంటప్పుడే ఔత్సాహిక కళాకారులుగాని, ప్రజలుగాని ఎవర

ఊహాజగత్తులో స్మిత్

బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం వ్యాఖ్య

లండన్ ఆగస్టు 16

రొడీషియా ప్రధాని ఇయాన్ స్మిత్ ఊహాజగత్తులో వున్నారని బ్రిటిష్ విదేశాంగశాఖ నేడు వ్యాఖ్యానించింది.

నిన్న బి బి సి కి ఇయాన్ స్మిత్ ఇచ్చిన ఇంటర్వ్యూలో మెజారిటీ పాలన తన దేశానికి 'విషాద కర' మౌతుందని చెప్పిన అంశంపై విదేశాంగ ప్రతినిధి పై వ్యాఖ్య చేశారు

శ్రీ దేశ్‌రాజ్‌కు సి. బి. ఐ. బంగారు పతకం

న్యూఢిల్లి, ఆగస్టు 17

1975వ సంవత్సర ఉత్తమ సిఆర్‌పిఎఫ్ అధికారిగా సి బి ఐ పోలీసు సూపరింటెండెంట్‌గా శ్రీ దేశ్‌రాజ్ గఖర్‌కు సి.బి ఐ బంగారు పతకం లభించింది. ఈ అవార్డుతో పాటు ఆయనకు రు. 1000 నగదుబహుమతి లభిస్తుంది

1957లో సి బి ఐ.లో చేరిన శ్రీ దేశ్‌రాజ్‌కు ఇదివరలో రాష్ట్రపతి పోలీసుపతకం లభించింది.

క్లర్కుల రిక్రూట్‌మెంటు

కేంద్ర ప్రభుత్వ సర్వేసులలోనికి 2000 మందిని రిక్రూట్ చేసుకొనుటకు పరీక్షలు నిర్వహించి పెంకు చేయబడును. ఎస్. ఎస్. ఎల్. సి. ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేయవచ్చును. నాలుగు రూపాయలు ఎం ఓ. ద్వారా ఒకేషనల్ గైడెన్స్ బ్యూరో. క్వార్టర్-1 వారికి పంపి గత పంవత్సరాల లోని పూర్తి చేసిన ప్రశ్న పత్రాలు మరియు పూర్తి వివరాలు పొందండి.

శ్రీ గన్నవరం డికి మునసబు

కోర్టువారి సముఖమునకు

OS. 256/71 EP. 82/71

వల్లభనేని రామయ్య Dhr.

and

అన్నె రామబ్రహ్మం jdr

యీ సెంబరు డిక్రీ వారి వసూలు నిమిత్తం jdr అలాకు తిగువ షెడ్యూలు దాఖలా ఎస్తాస్తి 6.9.76 తేదీన సైకోర్టు వారి వద్ద వేలం వేయ బడును గనుక కావలసినవారు వచ్చి పాడుకొనవలెను.

కృష్ణాజిల్లా గన్నవరం సబ్ రిజిస్ట్రారు యిలాకా పుడుపోత్తపట్నం గ్రామంలోని వేలం కాలపు ఆస్తి వివరం.

1. సర్వే నెం. 11 R.S. No. 291/1 యు. 1.62 ఇట్లు (0 668 హె) శేరీ మెర్కు భూమికి హద్దులు.

తూర్పు : కొమ్మినేని రామకోటయ్య భూమి

దక్షిణం : అన్నె నరసింహారావు బసవారావు వగైరా.

పడ్డర : కొమ్మినేని రామకోటయ్య ఆస్తి అన్నపూర్ణమ్మ

పుత్తరం. కొమ్మినేని వెంకటకృష్ణయ్య వగైరా.

బాకి కిస్మతు రు. 1500-00

అమీనా కిస్మతు రు. 4000 00

2. సర్వే నెం 11. R. S. No. 56/17 యు 0-13 ఇట్లు (0 052 హె) శేరీ పల్లంభూమికి హద్దులు.

తూర్పు : కుంటముక్కల వెంకట సుబ్బయ్య భూమి.

దక్షిణం : బండిక్రింద అన్నె ముసగు కాలువ

పడమర. తిప్పర్తి ముక్కంటయ్య

ఉత్తరం : అన్నె శివయ్య భూమి.

వాది కిస్మతు రు. 400-00

అమీనా కిస్మతు రు 600 00

3. సర్వే నెం 10) R S. No. 420/1 యు 1 45 ఇట్లు (0 584 హె) శేరీ మెరకభూమికి హద్దులు :

తూర్పు. గవిర్నేని రామయ్య వగైరా

దక్షిణం కొల్లి మురహరిరావు వగైరా

పడమర : కోడాలి దశరథరామయ్య వగైరా.

ఉత్తరం : కంతంసేని నాగయ్య వగైరా

వాది కిస్మతు రు. 1500 00

అమీనా కిస్మతు రు. 2000-00

N B: పై ఆస్తికి గన్నవరం సబ్ రిజిష్ట్రారువారి ఆఫీసులో 1-1 60 లగాయతు 1-9-72 వరకు ఎన్‌కం బరెన్సు సర్టిఫికెట్టు తీసుకొని దాఖలు చేయబడియున్నది

EC దాఖలా. 1 ది 6.7. 2 తేదీన రు 14 000/లకు (1) అన్నె రామబ్రహ్మం 2) యీ భావనయ్య 3) యీ రంగారావు, 4 యీ వెంకటకృష్ణారావుగార్లు వ్రాసుకున్న పరిశత్తు

2 ది 6 7-72 తేదీన పై 1 to 4 వారలు కాట్రగడ్డ విజయలక్ష్మి పేర వ్రాసిన దాన శెటిల్‌మెంటు

1 2 అన్యాక్రాంతములు డి కి దర్శిలా దికి ఎగవేయు దుర్దేశ్యంతో లాలూచీగా ప్రతివాది తన కుమార్లు పేరను, కుమార్తె పేరను వ్రాసినందున చెల్లనేరవు. గాన లొంబడవలసిన లేదు

ఇట్లు

ఎస్ ఎస్ మాధవరావు

Dhr తరఫు అడ్వొకేటు

ఆర్థిక కార్యక్రమం అమలు వేగిరం చేయాలని విజ్ఞప్తి

విజయవాడలో స్వాతంత్ర్య దినోత్సవ సభలలో

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ ఆగస్టు 15

భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నేడు వివిధ కేంద్రాలలో, విద్యా సంస్థలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు

20అంశాల ఆర్థిక కార్యక్రమం ఆచరణ పరంగా వక్తలు ప్రసంగించారు ప్రతిచోటా ప్రాధాన్యత నొందింది. కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరిగిన ఉత్సవాలు కావచ్చు నేడా సంస్థల ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమాలు కావచ్చు లేదా స్వాతంత్ర్య సమరయోధుల సభ కావచ్చు వారాపుగా అన్ని సభలలో ఆర్థిక కార్యక్రమం అమలుపై వక్తలు ప్రసంగించారు. ఆర్థిక కార్యక్రమం అమలును మరింత వేగిరం చేయాలని పెక్కు సభలలో వక్తలు కోరారు.

రాష్ట్ర ప్రభుత్వ సమాచార శాఖ రూరల్ లైన్ క్లబ్ సహకారంతో మాంటిస్సోరి కళాశాలలో 20 అంశాల ఆర్థిక కార్యక్రమం పై గోష్ఠి నిర్వహించింది. సభకు క్లబ్ అధ్యక్షులు శ్రీ యస్ పి ఆర్ ఎత్తర్ అధ్యక్షత వహించారు. విజయవాడ స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎ. వి. యస్. రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు తమ బాధ్యతలను నిర్వర్తిస్తారని ఎత్తి చెప్పారు. ఆర్థిక కార్యక్రమంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి శ్రీమతి అలివేలు బహుమతులు అందజేశారు. సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ జానకి రాం స్వాగతం చెప్పారు

గోష్ఠి కార్యక్రమం ప్రారంభంలో మాంటిస్సోరి విద్యార్థినులు 20 అంశాల ఆర్థిక పథకం, ఇతర అంశాలపై చక్కని నృత్యాలు ప్రదర్శించారు

రామలింగేశ్వర నగర్‌లో

బందరుకాల్వ ఒడ్డున గల రామలింగేశ్వర నగర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ సభ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యాన జరిగింది.

ఎనమదల సర్పంచ్ శ్రీ కామినేని నాగభూషణం సభకు అధ్యక్షత వహించారు. కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ బొడ్డు దేవసుందరం ప్రసంగిస్తూ రామలింగేశ్వర నగరి యాదవులకు వెంటనే పట్టాలు యివ్వాలని విజ్ఞప్తి చేశారు. కంకిపాడు సి డి ఓ శ్రీ సుందరరామయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు

పారిజాత భవన నిర్మాణానికి అభివృద్ధి కమిటి ధనాన్ని సేకరించినందుకు అభినందించి, పంచాయతీ సమితి నుండి రాదగు సహాయాన్ని సత్వరం లభ్యం చేయటానికి కృషి చేయాలనని హామీ యిచ్చారు.

రాష్ట్ర కాంగ్రెసు మహిళా విభాగ కన్వీనర్ శ్రీమతి చెన్నుపాటి విద్య ప్రసంగిస్తూ ఆర్థిక స్వాతంత్ర్యం కై కృషి సాగించవలసి వున్నదన్నారు శ్రీజాతీయ కొండయ్య శ్రీ అమ్మరాజు అప్పారావు, శ్రీ చెన్నుపాటి శేషగిరిరావులు ప్రసంగించారు శ్రీ టి సాంబమూర్తి వందనం సభకు సరిదయం చేశారు శ్రీ జ నాగిరెడ్డి వందన సమర్పణ చేశారు.

రామలింగేశ్వరనగర్‌లో జాతీయ పతాక నావిష్కరిస్తున్న కంకిపాడు వి. డి ఓ శ్రీ సుందరరామయ్య.

లెనిన్ భవన్‌లో

మూరా కార్మికసంఘం ఆధ్వర్యాన స్వాతంత్ర్యదినోత్సవ సభ లెనిన్ భవన్‌లో శ్రీ వడాల దాసన్న అధ్యక్షతన జరిగింది. అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు

శ్రీవడాల దాసన్న, సజ్జల బ్రేదీ యూనియన్ నాయకులు శ్రీ గుంటి వెంకన్న, మురా కార్మిక సంఘం సహాయ కార్యదర్శి శ్రీ ఉప్పంపాటి వెంకట సుబ్బారాజు ప్రసంగించారు సాయంత్రం ఆర్థిక కార్యక్రమం అమలు చేయుచు కొనటానికి మురా కార్మికులు కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు.

హామాలీ రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే ప్రవేశ పెట్టాలని, మురా కార్మికులకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని, పాత బస్సీలో ఎగువమతులు, దిగువమతుల సందర్భంగా కేసులు పెట్టటాన్ని విరమింపచేయాలని వారు విజ్ఞప్తి చేశారు

మొగ్రలాజపురం హరిజన వాడలో

విజయవాడ మొగ్రలాజపురం హరిజన వాడలో స్వాతంత్ర్య సమర యోధులు శ్రీ కాట్రగడ్డ మధుసూదనరావు మొగ్రలాజపురం హరిజనవాడలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మొగ్రలాజపురం మోటారు వర్కర్స్ యూనియన్ కార్యాలయం, జమ్మిచెట్టువద్ద శ్రీ కాట్రగడ్డ మధుసూదనరావు, ఆరోక్య నగరి వద్ద శ్రీ జానుదేవరావులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఏటి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ వేముల వల్లి శ్రీయిబాబు యీ కార్యక్రమాలను నిర్వహించారు.

లయన్స్ క్లబ్‌చే వైద్య పరీక్ష

విజయవాడ లయన్స్ క్లబ్ విజయ క్లబ్ సభ్యులు కంకిపాడు పంచాయతీ సమితిలోని వెల్పూరు గ్రామాన్ని నేడు దత్తత చేసుకున్నారు.

శ్రీ కె జి కె పల్లిబాబ్జనరావు నాయకత్వాన గ్రామంలో వైద్య పరీక్షను నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు శ్రీ యస్. శ్రీహరిరావు హరిజన ప్రాథమిక పాఠశాలకు పలకలు, పాఠ్యపుస్తకాలు, గ్లోబు బహూకరించారు.

మాంటిస్సోరిలో

మాంటిస్సోరి విద్యా సంస్థలో జాతీయ పతాకాన్ని ప్రిన్సిపాల్ శ్రీమతి వి. కోటేశ్వరమ్మ ఆవిష్కరించారు. శ్రీ కె వి.యస్. ప్రసాదరావు అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ రామకోటేశ్వరరావు, శ్రీమతి సావిత్రిలు ప్రసంగిస్తూ విద్యా ప్రమాణాలు పెంచటానికి సముచిత కృషి చేయాలన్నారు.

శ్రీ అసిఫ్‌పాషా

రాష్ట్ర న్యాయశాఖమంత్రి శ్రీ అసిఫ్‌పాషా పట్టణంలోని కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆంధ్ర రత్నభవన్‌లో పట్టణ అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ వై. వి రామచారావు నాయకుడు "కాంగ్రెసు ఇందు" విరుదు యిచ్చారు

సబ్ కలెక్టరు శ్రీ టి కె దివాన్ సబ్ కలెక్టరు కార్యాలయంలో, పట్టణ డి యస్. పి. శ్రీ వి. రామచంద్రుడు సేఫుంటీ అన్స్ నర్సింగ్ స్కూలువద్ద, క్రయిస్ డి యస్.పి శ్రీ టి యస్. జోసెఫ్ నెపెస్తుడే ఎడ్వంటిస్టు స్కూలువద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

ప్రభుత్వ ఆయుర్వేద హాస్పిటల్ వద్ద సూపరింటెండెంట్ డాక్టర్ పి. ఆనందస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు మంత్రి శ్రీ అసిఫ్‌పాషా సాంస్కృతికకార్యక్రమాలను ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. యస్. వెంకటాచారి, శాసన సభ్యులు డి. రామారావు ప్రసంగించారు ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ డి యస్. గోవిందరాజులు బహుమతులు అందజేశారు.

సత్యనారాయణపురంలో హనుమాన్ చౌక్ వద్ద పట్టణ స్వాతంత్ర్య సమర యోధుల సంఘ కన్వీనర్ శ్రీ యస్. కోటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

కంకిపాడులో

కృష్ణాజిల్లా కంకిపాడు గ్రామంలో కంకిపాడు బ్లాక్ కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంపై గ్రామ కమ్యూనిస్టుపార్టీ శాఖ కార్యదర్శి శ్రీ బోగరాజు ప్రసాదరావు జాతీయ పతాకాన్ని కమ్యూనిస్టు పార్టీ పతాకాన్ని శ్రీ బోగాదుల హనుమంతరావు ఎగురవేశారు.

గ్రామ పెందలలో అరుణ పతాకాన్ని పంచాయతీ సభ్యులు శ్రీ పరుచూరి రామయ్య, కంకిపాడు హరిజన పేటలో వ్యవసాయ కార్మిక సంఘ సభ్యురాలు దార్ల మంగమ్మ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పాలం లక్ష్మణస్వామి 20 అంశాల కార్యక్రమాన్ని అమలును త్వరితం చేయాలని విజ్ఞప్తి చేశారు.

చిల్లరవ రక్త సంఘం

కోటేశ్వరరావు మార్కెట్ సెంటర్‌లో శ్రీ సత్యనారాయణస్వామి కూరగాయల చిల్లర వర్తకసంఘం ఆధ్వర్యాన శ్రీసుంకర కనకారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ జి బాబూరావు, శ్రీ యస. రాఘవులు ప్రసంగించారు, జ్యోయలర్స్ అసోసియేషన్ వద్ద అధ్యక్షులు శ్రీ పజ్జా కోటి సూర్యప్రకాశరావు చౌదరి పతాకాన్ని ఆవిష్కరించారు శ్రీమతి యం తంద్రవదన ఆధ్వర్యాన భారత మహిళా మండలి వారు నిర్మల్ హృదయ్ భవన వాసులకు మిఠాయిలు పంచిపెట్టారు

యువజన కాంగ్రెసు నాయకులు శ్రీ గంగిశెట్టి బాబూరావు శ్రీ పి. యల్. నారాయణ, బండారు వెంకటేశ్వర్లు వివిధ కేంద్రాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

అఖిల భారత ముస్లిం సదస్సు

నవంబరు 30 న హైద్రాబాద్‌లో

విజయవాడ, ఆగస్టు 17

అఖిల భారత ముస్లిం విద్యా సదస్సు రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరి అలీ అహ్మదీ నవంబరు 30 న హైద్రాబాద్‌లో ప్రారంభించనున్నట్లు రాష్ట్ర న్యాయశాఖమంత్రి శ్రీ అసిఫ్‌పాషా యీ నెల 16 న ప్రకటించారు

విద్యాసదస్సు 3 రోజులపాటు జరుగుతుంది మలేషియా మాజీ ప్రధానమంత్రి శ్రీ టుంకు అబ్దుల్ రహమాన్, రాబిట్ ప్రతినిధులు, సౌదీఅరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రతినిధులు. భారతదేశంలో విద్యావేత్తలు యీ సదస్సులో పాల్గొనగలరని ప్రకటించారు హెచ్ వెంట్ బాక్సింగ్ ఛాంపియన్ శ్రీ మహమ్మద్ అలీ కూడా ఈ సదస్సుకు హాజరవుతారని చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు చీఫ్ గెస్ట్‌గా, శ్రీ అసిఫ్‌పాషా చైర్మన్‌గా డాక్టర్ యస్. ఏ మన్నన్ ప్రధాన కార్యదర్శిగా ఆహ్వానసంఘం ఏర్పడింది.

రు. 1 లక్షతో కల్యాణ మండపం

కన్యకా పరమేశ్వరీ సత్రంలో

విజయవాడ, ఆగస్టు 17

ఒక లక్ష రూపాయలతో కల్యాణ మండపాన్ని నిర్మించనట్లు కన్యకా పరమేశ్వరి సత్రం కమిటీ చైర్మన్ శ్రీ బయన వీరరాఘవరావు నిన్నటి రోజు తెల్పారు.

సత్రంలో ప్రస్తుతం ఆరు కల్యాణమండపాలు వున్నాయి. నూతన కల్యాణ మండపాన్ని త్వరలో ప్రారంభించ నున్నట్లు తెలిపారు. దీనికి శ్రీ పోలు బాబయ్య రు. 25 వేలు, నిటి పార్థరు 4 వేలు ఈ భవనానికి విరాళం యిచ్చారు. అన్ని కులాల వారు వివాహాలు చేసుకోవటానికి అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు.

ఉచిత హోమియో వైద్యశాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. యాత్రికులకు ఉచిత భోజన సౌకర్యం వున్నదన్నారు.

24.84 లక్షల టిక్కెట్టులేని ప్రయాణికుల పట్టివేత

న్యూఢిల్లీ, ఆగస్టు 16

1975 జులై ఒకటి నుండి 1976 జూన్ 30 వరకు అత్యవసర పరిస్థితి కాలంలో టిక్కెట్టు లేకుండా లేక సరైన టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేస్తున్న 24.84 లక్షల మంది వ్యక్తులను పట్టుకోవడం జరిగిందని నేడు రాజ్యసభలో తెలియచేయబడింది.

వారికి కోర్టులు విధించిన జరిమానా రు 34 04 లక్షలతోపాటు మొత్తం ఛార్జీలు అదనపు ఛార్జీలక్రింద రు. 346 56 లక్షలు వసూలు చేయడం జరిగిందని తెలుపబడింది.

స్టాక్‌హోమ్ అప్పీలుపై 400 సంతకాలు

సూర్యేరులో

మారెడు, ఆగస్టు 17

పశ్చిమగోదావరిజిల్లా సూర్యేరులో, ఇన్కుపాడు కాంతి సంఘీభావ సంఘాల ఆధ్వర్యాన, ఆయుధ పోటీ నిషారణకు, ప్రపంచ శాంతి, సంఘం ఆదేశం మేరకు స్టాక్‌హోమ్ అప్పీలుపై సుమారు 400 సంతకాలు సేకరించి ఆంధ్రప్రదేశ్ శాంతి సంఘీభావ సంఘ కార్యాలయానికి అందజేశారు

ఇంకా సంతకాల ఉద్యమంలో కొంత మంది కార్యకర్తలు కృషి చేస్తున్నారు

పారిశ్రామికాభివృద్ధి కమిటీ

ఈనెల 8న జరిగిన మార్కెట్ కమిటీ అభివృద్ధి మహాసభలో ఈ క్రింది వారిని పారిశ్రామికాభివృద్ధి కమిటీగా ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు. శ్రీయుతులు మన్నె గోపాలకృష్ణ గోఖలే, మల్లికి రామారెడ్డి, డాక్టరు ఎ.వి రెడ్డి వడ్డి కాశీ రమణారావు, సలమల్లి శ్రీరామరెడ్డి కర్రి వెంకటరెడ్డి బెంగ రామానుజయ్య, గుడిమెట్ల వెంకటరెడ్డి వడాల సత్యనారాయణరెడ్డి.

ఆస్పత్రి నిర్మాణానికి రు.40 వేల విరాళం

పెదుగురాళ్ళ ఆగస్టు 17

వల్లూరు తాలూకా జాలకల్లు గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు శ్రీ వంగేల వీరారెడ్డి భార్య నాగమ్మ గ్రామంలో ఆస్పత్రి భవన నిర్మాణానికి రు. 40 వేలు విరాళంగా యిచ్చారు,

ఇటీవల గురజాల తాలూకా కరవాల్ దాడు పై ఆస్పత్రి భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మాజీ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ ఎం ఆస్సారెడ్డి అధ్యక్షత వహించారు. ఇన్‌ఛార్జి డి డి వో. శ్రీ వేమా వెంకటేశ్వర్లు విరాళం యిచ్చిన నాగమ్మను అభినందించారు. శ్రీయుతులు పాకం గురువారెడ్డి కొత్త వెంకయ్య, దామెరవర్ల అన్నయ్యలు ప్రసంగించారు. (వి.వి.)

తమిళనాడు, పుదుచ్చేరి అనుబంధ పద్దులు

పార్లమెంట్‌కు సమర్పణ

న్యూఢిల్లీ, ఆగస్టు 16

1976-77 సంవత్సరానికి తమిళనాడు, పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతాలకి అనుబంధ పద్దులను నేడు పార్లమెంట్‌లో నిలువయ సభలో కేంద్ర ఆర్థికశాఖ డిప్యూటీమంత్రి శ్రీమతి మణిలా రోహతగి ప్రవేశ పెట్టారు.

ప్రస్తుతం రాష్ట్రపతి పాలనక్రిందవున్న తమిళనాడుకు సంబంధించి మొత్తం పద్దులు రు. 1255 లక్షలు వున్నాయి. దీనిలో రెవిన్యూ ఖాతాకు రు 395 80 లక్షలు పెట్టుబడి ఖాతాకు రు. 859 14 లక్షలు కేటాయింపు జరిగాయి.

లాటిన్ అమెరికా చర్చిలో సి.ఐ.ఎ.

మిషనరీల బృందం విమర్శ

లావాల్ ఆగస్టు 16

అధ్యక్షులు పోరు ఆమోదంతో లాటిన్ అమెరికా చర్చిలో సి ఐ ఏజెంట్లు చొరబడినారని అమెరికా మిషనరీల బృందం విన్నయిక్కడ ఆరోపించింది.

వర్తకులవారికి రోమన్ కేథలిక్ మిషనరీలు విడుదల చేసిన వాలు గుపేజీల పత్రంలో మిషనరీలను సమాచార సేకరణ కర్తగా సి ఐ ఎ ఎవియోగించిందని కొన్ని మిషనరీలు దాని ఏజెంటుగా మారిపోయాయని తెలిపింది

మార్కెట్ ధరలు

విజయవాడ, ఆగస్టు 16

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 13-8-76 నాటి టోకు ధరలు (క్వింటాల్ వరకు సంచి అద్దులు, వస్త్రాలు మినహా)

ధాన్యం

	మసూరి	అక్కుల్లు
విజయవాడ	108-00	95-00

బియ్యం

విజయవాడ	175-00	164-00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	135-00	—
రాజమండ్రి	—	—
గుంటూరు	130 00	—

	పెసలు	శనగలు
విజయవాడ	160 00	140.00
రాజమండ్రి	—	—
గుంటూరు	150.00	125.00

వేరుశనగ

	పప్పు	మూసి
విజయవాడ	—	—
నంద్యాల	—	—

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	26 -50	249 50
తాడేపల్లిగూడెం	—	—

ధనియాలు

విజయవాడ	575-00

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	825 00	822-00
కడప	—	—

మిర్చి

	1వ రకం	2 వ రకం
గుంటూరు	540 00	460-00

ప్రత్తి

	ముంగారి.	లక్ష్మి
అకోలా	—	—
పామర్రు	—	—

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	390 00	300-00

కొబ్బరికాయలు

	(1000) కొత్తవి	పాతవి
విజయవాడ	690.00	790.00
పొంగొల్లు	625.00	700.00

బొంగాయి

బంగారంపాలెం	10 (గ్రాముల 559.00
వెండి పాలెం	(కిలో) 1235.00

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీశాఖ

మార్కాపురం, ప్రకాశంజిల్లా

వేలము ప్రకటన

28 4.76 వ తేదీన ఈ కార్యాలయము నుండి జారీ చేయబడిన వేలం నోటీసులోని నిబంధనలను అనుసరించి యీక్రింది షెడ్యూలులో తెలిపిన విధంగా వంట చెరకును శ్రీ మార్కాపురం మండల అటవీ శాఖాధికారిచేగాని లేక వారిచే నియమింపబడిన అధికారిచేగాని బహిరంగముగా వేలము వేయబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది. వేలము నిబంధనలు మండల అటవీ శాఖాధికారి కార్యాలయము నుండి లేక దొర్నాల, ఎర్రగొండపాలెం రేంజి అధికారుల కార్యాలయములనుండిగాని పొందవచ్చును.

షెడ్యూలు

వేలము వేయు స్థలము	తేదీ	సమయము	వంటచెరకు వివరములు
ప్రభుత్వ కలపడిపో దొర్నాల	16.8 76 30.8 76	ఉదయం 11 గం. "	2800 క్యూ.మీటర్లు
ప్రభుత్వ కలపడిపో, ఎర్రగొండపాలెం	17.8.76 31.8.76	 "	800 క్యూ.మీటర్లు
ప్రభుత్వ కలపడిపో, రోళ్ళపెంట	26 8 76	"	360 క్యూ.మీటర్లు

కె. యమ్. లూథర్,

DIPR 1316/76. డివిజనల్ అటవీ శాఖాధికారి, మార్కాపురం

గంధ సమీక్ష

'గ్రహాంతర యాత్రికులు'

రచన: బొల్లిముంత నాగేశ్వరరావు

వెల : 5 రూపాలు

ప్రచురణ : అరణోదయ పబ్లికేషన్స్, తెనాలి

త్రైలంగులో సైంటిఫిక్ ఫిక్షన్ బాలా తక్కువ వచ్చింది. సాహిత్య ప్రపంచం లోనే హెచ్ జి వెల్స్ "వార్ ఆఫ్ ది వర్ల్డ్స్" "టైమ్ మెషీన్" లాగా నూ, జూల్స్ వెర్న్ 20000 లీగ్స్ అండర్ ది సీ" ఎరౌండ్ ది వర్ల్డ్ ఇన్ 80 డేస్ లాగానూ సంతకెక్కిన రచనలు బహు స్వల్పం. '20000 లీగ్' వ్రాసే నాటికి జలాంతర్గాములు లేవు 'వార్ ఆఫ్ ది వర్ల్డ్స్' వ్రాసే నాటికి గ్రహాంతర యానాలు లేవు అన్నటి కథలు ఊహాగానాలు. అందుకే ఫిక్షన్ - ఈనాటి ఫాక్ట్

సైంటిఫిక్ ఫిక్షన్‌ను వ్రాసినప్పుడు ఉత్సుకత రేకెత్తించే కాల్పనికంగానే కాక ఒక స్థాయంతో వ్రాసిన వారు మరీ తక్కువ, పట్టుబడినా సమాజంలో దరిద్రం కారణంగా ఎన్నో దొస్తాలు చెరగుతున్నాయి వాటి నిత్య, నవ రూపాన్ని కళ్ళకు కట్టినట్టుగా చెప్పటానికి రచయిత సైంటిఫిక్ ఫిక్షన్‌ను వుండే శిల్పాన్ని వాడుకున్నారు

ఏదో గ్రహం నుంచి ఇద్దరు యాత్రికులు వస్తారు. వారిది ఆదర్శప్రాయమైన సమాజమూ వ్యవస్థా వారికి మన సమాజంలో వి దొస్తాలన్నింటినీ వివరించక తప్పక, పేదరికం నేపథ్యంగా పోతారు. "నేను"గా కథ చెప్పి రచయిత.

వర్తమాన స్థితిగతుల్ని, ఉత్తమాదర్శాలనూ ఎవరిస్తూ వాగిన ఈ రచన నూతన ప్రయోగం కదవతగ్గది. అయితే "దిస్-కోవిరీ ఇట్లా" లాంటి ఎత్తుగా వుండే ప్రయోగాలు చేయకుండా వుండవలసింది ముప్పదిఐదూ ముఖ చిత్రం వుంది వెనుక కవరు లిండా అర్థం చేసుకోవటానికి ప్రయత్నించిన అర్థం కాని అచ్చు తప్పులు

ఏది ఏమైనా ఇది మొదటి భాగమంటున్నారు రచయిత రెండో భాగం మరింత ఆశాజనకంగా వుంటుందని ఆశించవచ్చు.

— ప్రజారామ్

మిస్టర్ వైజాగ్

(శ్రీ పాత్ర లేని నాటిక) వెల : రు. 2/-

తిత్తి జగన్నాథరావు

అరుణా ఎడిటింగ్ హౌస్,

ఏలూరు రోడ్డు, విజయవాడ-2

ఒక రైలు ప్రమాదంలో పోలీసు ఇన్‌స్పెక్టర్ రామారావు చచ్చిపోతే, అది పోలీసు కలిగిన గజ్జాల సాంబడు అనే గజదొంగ, ఆ అవకాశాన్ని వినియోగించుకొని రామారావులా నటించి, పాకిస్తాన్ గూఢచారి మహ్మద్ సహాయంతో స్మగ్లింగుకూ దేశద్రోహానికీ పూనుకుంటాడు.

వైజాగు సదానందం - మిస్టర్ వైజాగు నాటిక అర్థంతరమూ మెజిస్ట్రేటు ముందు వాదించి, దొంగ ఇన్‌స్పెక్టరు బండారాన్ని బయట పెట్టి మెజిస్ట్రేటు మెప్పును పొందుతాడు. సూక్ష్మంగా కథ యిదీ.

"సంబంధం - సమంజసం - ఇలాంటి అర్థవత్తర ప్రావలు నాటకానికి ఎనికొస్తాయి కాని, టట్టానికి "బంధం,"

"సమాజసీ' అవసరం.'

"కాని, అక్కడ న్యాయానికి జరీదు ఎక్కువ.' అని యువకుడంటే, 'జరీదు లేని కేసు అదొక కేసుటోయ ? అయినా ఆటువంటి వాటి జోలికి మేం పోవాదదు" అంటాడు మెజిస్ట్రేటు.

'బాక్సింగ్ ఆఫ్ వర్డ్సు యాజ్ వెరీ వెరీ బేడ్ టూ మచ్ బేడ్' అంటాడు మెజిస్ట్రేటు

విద్రోహాలు పుంజుకొని, రాజకీయపు టూరుకుచ్చులలో చిక్కుకుని, అందర్నీ భయపెంచి, కుర్రవెధవ దేశాలు, న్యాయం జరీదుకు తట్టుకోలేక ఈ నాటకం ఆడాను.-ఇటువంటి అనేక విదూర ప్రయోగాలు చేసి కూడా రచయిత రాదకొండ విశ్వనాథశాస్త్రి వంటి వారి ప్రశంసలు పొందడం గమనార్హం

నాటికకు సంభాషణా చాతుర్య ఔచిత్యం, సహజత్వం ప్రాణాధారాలు. అవి లోపించి కూడా అనేక వరిషత్ ప్రదర్శనల్లో బహుమతులు పొందడం రచనకు జాతీయతా బహుమతి కేటాయింపు లేకపోవడం) కూడా గమనార్హమే.

— ఉమారాణి.

అన్నవరం

అన్నవరం ఆలయ సమాచారం

ఆగస్టు 16 న ఆలయానికి రు. 1,00,000 ఆదాయం వచ్చింది. 1,000 మంది భక్తులు సత్యనారాయణ వ్రతం ఆచరించారు. 2,000 మంది భక్తులు అన్నదానం స్వీకరించారు. 5,000 మంది భక్తులు ఆలయ దర్శనం చేసుకున్నారు. 1,000 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. 1,000 మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. 1,000 మంది భక్తులు వాహనాలు పార్కింగు చేసారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటి పారుదల, విద్యుత్ శాఖ [నీటి పారుదల విభాగము]

నెల్లూరు సర్కిల్, నెల్లూరు

టెండరు నోటీసు

నం. 21/76-77, కాంట్రాక్టు పద్ధతి :లంప్సమ్

నీలు చేసిన టెండర్లు యీ క్రింద కనుపరచిన తరగతులలో జి ఓ నెంబరు 1077 పి డబ్ల్యు డి, తేది 10-7-67 ప్రకారము రికిమ్మన కాబడిన కాంట్రాక్టర్ల వద్దనుండియు మరియు ప్రసిద్ధీకరించిన కాంట్రాక్టు సంస్థల నుండియు ఈ దిగువ కనుపరచిన పనులకు నెల్లూరు సర్కి

వలసవాద, జాతీయ వివక్షతా విధానాలకు బారత్ ప్రతిపుటన : కొలంబోలో శ్రీమతి గాంధి పునరుద్ఘాటన

అలీన దేశాల శిఖరాగ్రమహాసభ అధ్యక్ష స్థానానికి సిరిమావోను ప్రతిపాదిస్తూ ప్రసంగం

కొలంబో, ఆగస్టు 16

అన్నిరకాల వలసవాదాలకు, జాతి వివక్షతా విధానాలకు వ్యతిరేకంగా భారత్ తీవ్రంగా పోరాడుతుందని భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు పునరుద్ఘాటించారు.

అలీన దేశాల శిఖరాగ్ర మహాసభ అధ్యక్ష స్థానానికి శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే పేరును ప్రతిపాదిస్తూ చేసిన క్లుప్తమైన ప్రసంగంలో శ్రీమతి గాంధి పై విధంగా చెప్పారు.

అధ్యక్ష స్థానానికి సిరిమావో పేరును, భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈజిప్టు అధ్యక్షులు అన్వర్ సాదత్‌లు ప్రతిపాదించారు.

గుయానా ప్రధాన మంత్రి బోర్హా స్పాన్హామ్, సైప్రస్ అధ్యక్షులు అర్చిబిషప్ మకారియోస్‌లు బలపరిచారు.

శ్రీమతి సిరిమావో బండారునాయకే ఎన్నికైనట్లు ప్రకటించబడగానే ప్రస్తుత చైర్మన్ ఆల్జీరియా అధ్యక్షులు బౌమెడిన్ అధ్యక్ష స్థానాన్ని ఖాళీచేసి, శ్రీమతి సిరిమావోను ఆహ్వానించారు.

వచ్చే మూడు సంవత్సరాలకు అలీన ఉద్యమ అధ్యక్షురాలిగా శ్రీమతి సిరిమావో ఎన్నిక కావడం పత్యులు హర్షధ్వానాలు చేశారు.

తనను ఎన్నుకొన్నందుకు సభ్యదేశాలకు కృతజ్ఞతలు తెలుపుతూ సర్వదేశాలు తనపై వుంచిన విశ్వాసం తనకు తెలుసునని సిరిమావో అన్నారు.

ఈ మహత్తర అలీన వుద్యమంయొక్క ఉన్నతాశయాలకు తాను అంకితం అవుతానని, వుద్యమ ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని సిరిమావో అన్నారు

అధ్యక్ష పదవికి తన పేరును ప్రతిపాదించినందుకు ఈజిప్టు అధ్యక్షులు సాదత్, భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీలకు శ్రీమతి సిరిమావో కృతజ్ఞతలు తెలిపారు.

దూరదృష్టిగల రాజనీతిజ్ఞురాలా సాదత్ అలీనఉద్యమ పురోగతికి అత్యంత విలువైన సేవచేస్తున్నారని శ్రీమతి సిరిమావోఅన్నారు

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ మహోన్నతమైన నాయకురాలని ఆమె అభివర్ణించారు. అలీన ఉద్యమ ఐక్యతకు సంఘీభావానికి శ్రీమతి గాంధి చేస్తున్న కృషిని ఆమె ప్రశంసించారు.

శ్రీమతి గాంధీ ప్రసంగం

ఈ సందర్భంగా శ్రీమతి గాంధీ ప్రసంగిస్తూ సిరిమావో అమ్మభవం, సౌహార్దం, సేవా తత్పరతగల నాయకురాలని, శిఖరాగ్రసభలో అవగాహన, మైత్రీ భావనతో కూడిన సామకూల కార్యాచరణ పద్ధతిన్ని రూపొందించేందుకు సిరిమావో సహాయపడగలరన్నారు

ఈరోజు మహాసభలో చర్చకు రానున్న మౌలిక సమస్యలపై మాట్లాడడానికి నేను సుముఖంగా లేను. అనేక క్లిష్ట సమయంలో భారత్ అభిప్రాయాలు, స్థిరమయిన సూత్రబద్ధమైన వైఖరి అందరికీ తెలిసినవే కాబట్టి, కర్మలలో మేము ఎల్లప్పుడూ స్వేచ్ఛ, న్యాయం, సహనత్వం, సహకారం వైపునే వున్నాం అని శ్రీమతి గాంధీ అన్నారు.

అన్ని రకాల వలసవాదం జాతి వివక్షతా విధానాలకు వ్యతిరేకంగా భారత్ తీవ్రంగా పోరాడింది రాజకీయ ఆర్థిక వత్తిడులకు లొనైనందుకూడా అని ఆమె చెప్పారు

ప్రధాని సిరిమావో, నేటి ఉదయం మీ ప్రసంగంలో మన ఉద్యమానికి ఎదురయ్యే సవాళ్ళను వివరించారు మనం పురోగమించాల్సిన లక్ష్యాలను వివరంగా తెలియజెప్పారు." అని శ్రీమతి గాంధీ అన్నారు.

మరింత సమానత్వంగల నూతన అంతర్జాతీయ ఆర్థిక రాజకీయ వ్యవస్థకై రాజనీతికి, సహకారానికి కొలంబోనుండి పిలుపు నివ్వాలని శ్రీమతి గాంధీ అన్నారు.

అలీన వుద్యమాన్ని పునరుజ్జీవం చేయడానికి దేశాలమధ్య శాంతి సమస్యలకు అలీన వుద్యమాన్ని మరింతసమర్థవంతమైన అయుధంగా, దేశాలమధ్య సహేతుకమైన సహకారాన్ని సాధించేలా చేసేందుకు ప్రసంగంలో వగానికి పైగా దేశాల నాయకులు యిక్కడ సమావేశమవుతున్నారు.

బంగ్లా అధ్యక్షుడు కొలంబో చేరిక

కొలంబో, ఆగస్టు 16

అలీనదేశాల అయిదవ శిఖరాగ్ర మహాసభకు హాజరయ్యేందుకు బంగ్లాదేశ్ అధ్యక్షుడు ఎం. పయీమ్ నేడు యిక్కడకు చేరుకున్నారు.

విమానాశ్రయంలో అయనకు శ్రీలంక వ్యవసాయ మంత్రి హెక్టార్ కొప్పేకడువా స్వాగతం చెప్పారు

సామ్రాజ్యవాదకుట్రల పట్ల అప్రమత్తత

కెన్నెత్ కౌండా హెచ్చరిక

కొలంబో, ఆగస్టు 16

అలీన ఉద్యమానికి వ్యతిరేకంగా సామ్రాజ్యవాదులు ఉధృతం చేస్తున్న కుట్రలపట్ల దృఢంగా వుండి అప్రమత్తంగా వుండాలని జాంబియా అధ్యక్షుడు కెన్నెత్ కౌండా హెచ్చరించారు

శిఖరాగ్ర సభకు అతిథ్యమిచ్చిన శ్రీలంకకు ఆఫ్రికా తరపున ఆయన కృతజ్ఞత తెలిపారు.

పెరిగిన బాధ్యత

ఉద్యమ ప్రమాణం పెరగడంతో పాటు బాధ్యతకూడా పెరిగిందని వనామా ప్రధాని జనరల్ ఉమారొటొరిజోస్ చెప్పారు.

వనామా ప్రప్రథమంగా పూర్తి సభ్యత్వంతో సభలో పాల్గొంటూంది లాటిన్ అమెరికా తరపున శ్రీలంకను అభినందించింది.

అంతులేని నైతికశక్తి

అలీన ఉద్యమ భవిష్యత్తుపై సందేహం ఉన్న సందేహాలకు విన్నంగా ఈనాడు ఆ అలీన నైతికశక్తి" పెరిగిందని సైప్రస్ అధ్యక్షుడు ఆర్చిబిషప్ మకారియోస్ అన్నారు

సందేహాలు వెలిబుచ్చినవాడు పొరపడ్డాడు. మొదటి సభ నాటి సభ్యత్వం 25 కాగా అది ఈనాడు 85 అయిందంటే ఉద్యమం సూత్రాలకు గుర్తింపు వచ్చిందని రుజువయింది అన్నారు.

ఆసియా ప్రాతినిధ్య సమస్య పరిష్కారం కానిస్థితి

కొలంబో, ఆగస్టు 16

25మంది సభ్యులుగల అలీన ఉద్యమ నూతన సమన్వయ బ్యూరోలో ఆసియా ప్రాతినిధ్య సమస్యపై నేడు జరిగిన చర్చలో పరిష్కారం కుదరలేదు.

ఆసియా ప్రాంతానికి కేటాయించిన 8 స్థానాలకుగాను రెండుస్థానాలకు అఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్‌లు ఒక స్థానానికి, ఉత్తరకొరియా దక్షిణ కొరియాలు ఒకస్థానానికి పోటీచేస్తున్నాయి.

ఈ దేశాలు యితర దేశాల తోడ్పాటుతో చర్చలు జరుపుతున్నాయి. మిగతా ఆరు స్థానాలకు భారత్, శ్రీలంక, ఇరాక్, సిరియా, పాలస్తీనా విముక్తి ఉద్యమం, ఇండోనేసియాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి

అలీన ఉద్యమం ప్రారంభమైన నాటి నుండి అఫ్ఘనిస్థాన్ సభ్యత్వం కలిగివుంది లెబ్‌గ్రేడ్ సమావేశంలో కూడా ఈ దేశం పాల్గొన్నది.

బంగ్లాదేశ్‌లో సంవత్సరంక్రితం జరిగిన తిరుగుబాటు వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బంగ్లా ప్రతినిధివర్గం నాయకులు, డిప్యూటీ చీఫ్‌మార్షల్‌లా అడ్మినిస్ట్రేటర్ జియావుర్ రహమాన్ గత రాత్రి ప్రతినిధులకు విందుచేశారు ఈ తిరుగుబాటులో వంగబంధు ముజిబుర్ రహమాన్, ఆయన కుటుంబం మొత్తం హత్య గావింపబడిన విషయం పాఠకులకు విదితమే

తిరుగుబాటు వార్షికోత్సవం జరిపిన విందు ఏర్పాటు చేయటం శిఖరాగ్ర సమావేశానికి హాజరౌతున్న పలువురు ప్రతినిధులలో కొంత అసంతృప్తిని కలిగించింది దీనితో సమన్వయ కమిటీకి బంగ్లాదేశ్ ఎన్నికయ్యే అవకాశాలు సన్నగిల్లాయి.

ఇది ఇలా వుండగా విదేశాంగ మంత్రుల సమావేశం అధ్యక్షులపిలిస్తేనే వస్తామని అంటూ నాయకులు అఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్, సురినామ్‌లు దేశాలను చర్చించుకొనే విముఖం సమన్వయ కమిటీసభ్యుల సంఖ్యను పెంచే విషయంపై సంప్రదింపులు జరుపుతున్నట్లుతెలుస్తున్నది.

వ్యవస్థాపకులకు జే జే లు

అలీనఉద్యమ వ్యవస్థాపకుల జన్మదినోత్సవం శిఖరాగ్రసభ సదస్సు విరామం సూచించి పాటించింది

ప్రారంభ సభలో జాంబియా అధ్యక్షుడు కెన్నెత్ కౌండా ప్రసంగిస్తూ అధ్యక్షుడు టిటో "నవకర్మలర్ నెహ్రూ, నాసర్ నుమూ, ఇందరు నాయకులు జేజేలు అర్పించారు. వీరంతా అలీన ఉద్యమ మహత్తర పుత్రులు. వారి ముద్రలే ఉద్యమ పురోగతిపై పడినవి వెళ్ళాడు అని చెప్పారు.

వారిలో నేటికీ సజీవులై, సభకు హాజరై ఉన్నటిటో నేవలను ఆయన ప్రత్యేకించి ప్రస్తావించారు.

శ్రీమతి గాంధితో వియత్నాం ప్రధాని చర్చలు

కొలంబో ఆగస్టు 16

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో సమైక్య వియత్నాం పోరాటాన్ని రిపబ్లిక్ ప్రధాని ఫామ్‌వాన్‌డాంగ్ నేడిక్కడ చర్చలు జరిపారు.

ఆసియా పరిణామాలపై వారిరువురు సవివరం అభిప్రాయాలను తెలియజేసుకున్నారు

భారత దేశంలో నవ్వి హితంగా పనిచేయడం తమకు గానవని ఫామ్‌వాన్‌డాంగ్ చర్చలు సందర్భంగా తెలియజేశారు

భారతదేశాన్ని సందర్శించడం పట్ల సిందిగా ఫామ్‌వాన్ డాంగ్‌ను శ్రీమతి గాంధీ ఆహ్వానించి దాదు భారత దేశాన్ని సందర్శించడం తన బాధ్యత అని డాంగ్ తెలిపారు

అలీనదేశాల బహ్య వార్తా సంస్థపై ఢిల్లీ ప్రకటన సంతృప్తి

కొలంబో, ఆగస్టు 15

అలీన దేశాల బహ్య వార్తాసంస్థ ఏర్పాటుపై ఢిల్లీ ప్రకటనను, ఢిల్లీ సమావేశం ఆమోదించిన వార్తాపంక్తి కలిగివున్నవిని సభా ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేసుకున్న ప్రావీణ్యతను అభినందించారు అలీన దేశాల శిఖరాగ్ర సమావేశంలో పంచిపెట్టారు

ఢిల్లీ సమావేశ అధ్యక్షులైన భారత దేశీయ సమాచారశాఖ మంత్రి శ్రీ వి. వి. కృష్ణా, జ్ఞప్తి మేరకు ఈ పత్రాన్ని పంచారు

అలీన దేశాల బహ్యవార్తా సంస్థపై ఢిల్లీ సమావేశం ఆమోదించిన ప్రతాలను, సమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రసంగాన్ని శిఖరాగ్ర సమావేశం ప్రతినిధులకు పంపిణీ చేయాలని శ్రీ కృష్ణా మహాసభ అధ్యక్షునికి పంపిన సందేశంలో కోరారు

నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు కృషి

అలీన మహాసభలో కర్ట్ వాల్డీమ్ విజ్ఞప్తి

కొలంబో, ఆగస్టు 16

అలీనవ్యవస్థగా వున్న మన ప్రపంచాన్ని మెరుగు పరిచేందుకు నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేయవలసిందిగా ఐరాస ప్రధాన కార్యదర్శి కర్ట్ వాల్డీమ్ గారు నేడిక్కడ పిలుపునిచ్చారు.

అలీన దేశాల అయిదవ శిఖరాగ్ర మహాసభలో మొదటి రోజున ప్రసంగిస్తూ అలీనవ్యవస్థ ప్రపంచాన్ని మెరుగుపరిచేందుకు అయిదు అంశాల పథకాన్ని ఆయన సూచించారు ఈ అయిదు అంశాలు: నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ, సముద్ర తీరం, పారిశ్రామిక సంబంధాలను పరిష్కరించడం కొనసాగుతున్న కృషి, వలసవాద చివరి అవశేషాలను నిర్మూలించడం, సామాజిక న్యాయాన్ని సాధించేందుకు మానవ హక్కులపట్ల గౌరవం

ఇవన్నీ వున్నాడి పనులు, వీటిని బహిరంగా ఎదుర్కొనేందుకు యిక్కడి నుండి సంసిద్ధమవుతాం అని శ్రీ వాల్డీమ్ అన్నారు

నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ భావం దీర్ఘకాలంగా అలీన దేశాలు నొక్కి చెబుతున్న ప్రావీణ్యతను అని ఆయన చెప్పారు

గత 15 సంవత్సరాలనుండి ప్రపంచ వ్యవహారాలలో అలీన వుద్యమం పాల్గొన్న పాత్రత్మక పాత్రకు అయిదవ అలీనదేశాల శిఖరాగ్రసభ ఎత్తిండ సాక్ష్యమని ఆయన అన్నారు.

బహ్యరాజ్యసమితి పాత్రను పటిష్టపరచాలన్న అలీనదేశాల మాదులేని వైఖరి పట్ల వాల్డీమ్ ప్రత్యేకంగా సంతృప్తి వ్యక్తపరచారు. అలీనదేశాల కృషి బహ్యరాజ్యసమితి సూత్రాలను, ప్రయోజనాలను దొహదం చేస్తాయి అని ఆయన అన్నారు.

రొడీషియాలో ఒక శాంతియుత పరిష్కారం సాధించేందుకు ఐ.రా.స ఆఫ్రికా నాయకులు. ఇరు మధ్యవర్తులు చేసిన ప్రయత్నాలు సఫలం కలేదు రొడీషియా సమస్య పట్ల వ్యతిరేకమైన మైనారిటీ ప్రభుత్వం వాస్తవాన్ని గుర్తించడానికి నిరాకరించినంత కాలం సంక్షుభ్రణలు తప్పనివిగా కొనసాగుతాయి, విస్తరిస్తాయి అని వాల్డీమ్ హెచ్చరించారు

రొడీషియాలో వెంటనేమైనారిటీ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడే ఈ సమస్యకు పరిష్కారం కుదురుతుందని నానమ్మకం అని వాల్డీమ్ స్పష్టీకరించారు రొడీషియాలో మైనారిటీ పాలనను అంతమొందించేందుకు కృషిని కొనసాగించడంపట్ల వుందని ఆయన చెప్పారు.

నామిబియాలో పరిస్థితి బహ్యరాజ్య సమితికి తీవ్ర ఆందోళనను కలిగిస్తోందని ఆయన చెప్పారు.

ఈ నెలలో భద్రతామండలి డిమాండ్ చేసిన విధంగా నామిబియా ప్రజలకు అధికారాన్ని దఖలు పరిచే నిమిత్తం దక్షిణాఫ్రికా ఒక అనిశ్చితమయిన ఎత్తుకాన్ని సమర్పించవలసి వుందని ఆయన చెప్పారు

దక్షిణాసియాలో పరిస్థితి మొత్తంమీద ప్రోత్సాహకరంగా వున్నట్లు కనిపిస్తోందని వాల్డీమ్ చెప్పారు ఆ ప్రాంతంలో మరింత అవగాహన సహకారం పెంపొందుతున్నాయన్నారు ఈ వాతావరణం హర్షదాయకమైందని, ఈ వాతావరణం దీర్ఘకాలంగా వున్న సమస్యలకు పరస్పర సంతృప్తికర మైన పరిష్కారాన్ని కనుగొనేందుకు ఎలా యోగపడుతుందని ఆయన చెప్పారు.

చైనాలో తిరిగి భూకంపం

టోకియో, ఆగస్టు 16

చైనాలో భారతీయ కాలమానం ప్రకారం గత రాత్రి 7.41 గంటలకు భూకంపం సంభవించినట్లు యిక్కడి భూగర్భ ఎలోదనా సంస్థ నేడు తెలియజేసింది

గత నెలలో భూకంపాలు సంభవించిన ప్రాంతానికి 1520 కిలో మీటర్ల దూరంలో గత రాత్రి తీవ్ర భూకంపం సంభవించినట్లు అమెరికా భూగర్భవేత్తలు తెలిపారని ఎ.పి విలేకరి తెలియజేస్తున్నారు

భూకంపకేంద్రం ఉత్తరంగా 400 - కిలో మీటర్ల దూరంలో ఈ భూకంపం సంభవించిందని అమెరికా భూగర్భ శాస్త్రవేత్త బాల్టిల్ పెర్సన్ తెలిపారు. భూకంపం వల్ల ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరిగినట్లు తెలియరాలేదని చెప్పారు

తిరప్ జిల్లాలో నూనె లభ్యం

కలకత్తా, ఆగస్టు 16

అరుణాచల్ ప్రదేశ్ తిరప్ జిల్లాలో గాంధి గ్రామానికి నైఋతిగా 4 కి లో మీటర్ల దూరంలో నూనె లభ్యమైనట్లు భారత భూగర్భ సర్వేద్వారా తెలుస్తున్నది.

నూనె, వీరుగల మచ్చును పరీక్ష నిమిత్తం మానె ఖనిజాయువుల కమిషనకు పంపారు.

ఢిల్లీ ఆసుపత్రుల్లో క్రిమి వ్యాధి నిరోధానికి చర్యలు

లోక్‌సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ ఆగస్టు 16

ఢిల్లీ ఆసుపత్రుల్లో అంటువ్యాధినిల్లు సరిపడిన మృతిచెందడంపై కాంగ్రెస్ సభ్యులు శ్రీ యం. సి. దాగా లోక్‌సభలో ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానానికి ఆరోగ్య శాఖమంత్రి శ్రీ కరణ్‌సింగ్ సమాధానం చెబుతూ గత సంవత్సరం సెప్టెంబరు నుండి 'సాల్మొనెల్లా-న్యూపోర్ట్టు' క్రిమివల్ల కలుగుతున్న కడుపు నొప్పి, విరేచనాలు, వాంతులు, జ్వరం వల్ల ఢిల్లీ ఆసుపత్రుల్లో 125 మంది పసిపిల్లలుకాగా 43 మంది మృతిచెందారని తెలియజేశారు.

ఈ విషయంలో సభ్యుల ఆందోళనలో మంత్రి భాగం పంచుకుంటూ ఆరోగ్య విషయాల్లో దేశంలోని యితర అనుపత్రులకు అదర్శంగా వుండాల్సిన ఢిల్లీ ఆసుపత్రుల్లో యీ పరిస్థితి ఏర్పడటంపట్ల తాను వ్యక్తిగతంగాకూడా ఆందోళన చెందుతున్నానని అన్నారు.

ప్రస్తుతం యీ అంటు వ్యాధిని గురించి అధ్యయనం జరుపుతున్న బృందం వివేదిక అందినతరువాత ఆ అంటు వ్యాధిని అదుపులో కి తేవడానికై ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటుందని అన్నారు

ఆగస్టు 9న నియమించిన ఈ అధ్యయన బృందం 1976 సెప్టెంబరు 15లోగా వివేదికను అందజేయాలని ఆదేశించడం జరిగింది.

సూళ్ళూరుపేటలో బాలికల హాస్టలు భవనానికిశంకుస్థాపన

మంత్రి శ్రీ భాట్టంచే

సూళ్ళూరుపేట, ఆగస్టు 16

సూళ్ళూరుపేటలో రు 7.3 వేల విలువ చేసే సాంఘిక సంక్షేమ హరిజన బాలికల హాస్టలు భవనానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి మొన్న శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతమున్న 152 హాస్టలు భవనాలకు తోడుగా గత రెండు సంవత్సరాలలో 114 హాస్టల్ భవనాల నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు.

తడ, కొత్తపట్నం, జాటంబేడుకు చెందిన 50 మంది మత్స్యకారులు నైలాన్ వలలను కొనుగోలు చేసుకునే నిమిత్తం సూళ్ళూరుపేట స్టేట్ బ్యాంక్ మంజూరు చేసిన రు. 2.5 వేల రుణాన్ని మంత్రి వారికి పంపిణీ చేశారు అలాగే కొదపోలూరుగ్రామ గిరిజనులకు 15 యిళ్ళ స్థలాల పట్టాలను పంపిణీ చేశారు.

ఈ ఉత్సవానికి జానపదకళాకారులు శ్రీ పి వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు యన్ శ్రీనివాసులరెడ్డి, వి. వేంకటరెడ్డి, ఎ వెంకటేశ్వరులు మాట్లాడారు

(వి. వి.)

సభలు-సమావేశాలు

విశాఖపాటపట్నం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యవర్గ సమావేశం యీనెల 20 వ తేదీన విశాఖపట్నంలో పార్టీ కార్యాలయంలో జరగుతుంది.

భద్రతా సంఘానికి భారత అభ్యర్థిత్వం

ఆసియా దేశాల ఆమోదం

ఐ. రా. స. ఆగస్టు 16

ఐ రా స భద్రతామండలిలో సభ్యత్వానికి భారత అభ్యర్థిత్వానికి ఆసియా దేశాలు తమ తమ ఆమోదాన్ని తెలియజేశాయి

1977 జనవరి 1వ తేదీనుండి రెండు సంవత్సరాల పాటు ఈ సభ్యత్వం వుంటుంది

జపాన్ పదవీకాలముగిసిన అనంతరం భద్రతా సంఘంలో ఆసియానుండి ఒక స్థానం బాకీ అవుతుంది. ప్రాంతీయ గ్రూపునుండి భద్రతా సంఘానికి అయిదుగురు శాశ్వతంకాని సభ్యులను జనరల్ అసెంబ్లీ ఎన్నుకుంటుంది

ఈ సంవత్సరం వచ్చే సమావేశంలో ఎలాంటి ప్రతిబంధకాలు లేకుండా జనరల్ అసెంబ్లీ ఆసియా స్థానానికి భారత్‌ను ఎన్నుకొనవచ్చునని భావించబడుతోంది

ఆసియా స్థానానికి అభ్యర్థిని ఎన్నుకొనేందుకు వచ్చే సమావేశానికి సంబంధించిన వివరాలను తర్చించేందుకు ఆసియా గ్రూప్ నేటి ఉదయం సమావేశమయింది

ఆసియా స్థానానికి ఫిలిప్పైన్స్, మంగోలియాలు కూడా తమ అభ్యర్థిత్వాలను ప్రతిపాదించాయి. కాని నేటి ఉదయం గ్రూప్ సమావేశంలో రెండు దేశాలు భారత్ ఎన్నికకు వ్యతిరేకించకుండా ఉపసంహరించుకున్నాయి.

భారతీ అభ్యర్థిత్వానికి ఆసియా గ్రూపులో శ్రీలంక, సిరియా, కువాయిట్, ఫిలిప్పైన్స్, ఇండోనేసియా, సింగపూర్, ఫిజి, మలేసియా, పాకిస్థాన్, లావోస్, నేపాల్, అఫ్ఘనిస్థాన్ ఇరాన్, బర్మాలు బలపరిచాయి

భారతి ఎన్నికకావడానికి వీలుగా తమ ప్రతిపాదనలను ఉపసంహరించుకొన్న ఫిలిప్పైన్స్, మంగోలియాలకు భారత్ తరపున డిప్యూటీ కార్యదర్శి (ప్రతినిధి) శ్రీ పాదీ క్లస్టర్ ఎత్తవానికి విడులు పంజూరుచేయ బడినాయని తెలిపారు

భారత్ భద్రతామండలి తదితర సంస్థలతో మైత్రీభావాన్ని పరిరక్షించడం పట్ల ఆసియా దేశాలకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు

సమావేశంలో ప్రసంగించిన దేశాలన్నీ అలీన వుద్యమంలో, అంతర్జాతీయ వ్యవహారాలలో, శాంతికోసం భారత్ పాత్రను ప్రశంసించారు

ఆసియా గ్రూప్ భద్రతామండలికి ప్రస్తుత నెల అధ్యక్షుడైన బంగ్లాదేశ్ ప్రతినిధి అధ్యక్షత వహించారు

గత సంవత్సరం ఆసియా స్థానానికి భారత్ పాకిస్థాన్, ఫిలిప్పైన్స్‌లతో పోటీ చేశాయి. పోటీ ముమ్మరంగా భారత్-పాకిస్థాన్‌ల మధ్య జరిగి జనరల్ అసెంబ్లీ ఓటింగ్‌లో ఎవరూ తేలని పరిస్థితిలో పాకిస్థాన్‌కు అనుకూలంగా భారత్ ఉపసంహరించు కున్నది ఆ సందర్భంగా అనేక దేశాలు యీ సంవత్సరం భారత్‌కు బలపరుస్తామని హామీ యిచ్చాయి

25 వేల యువజన సభ్యత్వం

వరంగల్ జిల్లా సమాఖ్య నిర్ణయం

వరంగల్, ఆగస్టు 16

జిల్లాలో 25 వేల యువజన సభ్యత్వాన్ని చేర్పించాలని, 2 వేల బాల సంఘ సభ్యత్వం చేర్పించాలని వరంగల్‌జిల్లా యువజన సమాఖ్య నిర్ణయించింది

జిల్లా యువజన సమాఖ్య కార్యకర్తల సమావేశం వరంగల్‌లో ఈ నెల 8న శ్రీ కంది మల్లారెడి అధ్యక్షతన జరిగింది.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యల్ వెంకట్రామయ్య దేశ రాజకీయ పరిస్థితిని, యువకుల కర్తవ్యాల గూర్చి వివరించారు. శ్రీ రావి భుజంగరావు కూడా మాట్లాడారు.

జిలా యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ టి. వెంకట్రాములు రాష్ట్ర సమితి సమావేశ నిర్ణయాలను వివరించారు.

రజకజన సేవాసంఘ సమావేశం

నరసాయపాలెం, ఆగస్టు 16

ఇటీవల గుంటూరుజిల్లా బాపట్లతాలూకా నరసాయపాలెం గ్రామ రజక జనసేవా సంఘం సర్వసభ్య సమావేశం నీళాత్మ్మ దేవాలయం ఆవరణలో శ్రీ వెంట్రప్రగడ కన్నారావు అధ్యక్షతన జరిగింది

గ్రామం చెరువు దుర్గూపున్న పోరంబోకు స్థలమునుబట్టలు ఉతుకుటకు ఉపకి బట్టలు ఆరవేసుకొనుటకు కేటాయిస్తూ వాటిని రెవెన్యూశాఖవారి ప్రొహిబిటరీ ఆర్డరు పుస్తకములో నమోదుచేసి ఆయుధులవలన రజక వృత్తిదారులకు యెట్టి యిబ్బందులు కలుగకుండా చేయవలసినదిగా ఎత్తుచ్చంతారిని, కల్లూకలెక్టరును కోరుతూ తీర్మానించారు

గ్రామంలో రజక వృత్తిదారులకు బ్యాంకుల నుండి ఆర్థిక సహాయము చేయవలసినదిగా కోరుతూ కూడా తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్‌లో వున్న రజక సభా కార సంఘాలన్నింటికీ కలిపి కేంద్ర రజక కో. ఆపరేటివు హౌస్ పన్ ఏర్పాటుచేసి దానిద్వారా సోపాయిడ్ ఫ్యాక్టరీ స్థాపించవలసినదిగా ప్రభుత్వమువారిని కోరారు. అనంతరం నూతన కమిటిని ఎన్నుకున్నారు

కాలేజీ వార్షిక సంచిక అవిష్కరణ

బూర్గంపాడు, ఆగస్టు 16

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల 1975 - 76 వార్షిక సంచిక "ఉషస్విని" శ్రీ జక్కుంట రేణాపయ్య, సమితి మాజీ అధ్యక్షులు ఇటీవల కళాశాల ఆవరణలో జరిగిన సభలో అవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులందు దాగియున్న సృజనాత్మక శక్తులు, భావాలు వ్యక్తపరచగలిగిన వారిని భవిష్యత్తులో దేశపౌరులు రచయితలు సాహితీవేత్తలు గావించుటకు తిర్చిదిద్దుటలో "ఉషస్విని" దోహదకారి కాగలదని పలువురు వక్కాణించారు

సభాధ్యక్షులు శ్రీ ఆర్ ఎల్ నారాయణ (తహశీల్దారు) దేశ పురోగతి యందు రచయితల పై గురుతర బాధ్యతలు కలవని రచయిత, కవి తన కలం బలంతో అహర్నిశములు కృషి సల్పి ఉత్తమ రచనలు కావ్యాలు సృష్టించాలని సూచించారు

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి బి టి ఎస్, రామారావుఅతిథులకు, ఎఖిరలకు స్వాగతం పలుకుతూసంచికను దించుటలోఎదుర్కొన్న సాధక బాధకాలను వివరించారు.

శ్రీ టి. యస్ శ్రీనివాస్ ప్రధాన సంపాదకుడు, 'ఉషస్విని' లిఖిత, ముద్రణ ప్రచురణ సంచికల వివిధ పరిణామాదులను వివరించి, వందన సమర్పణ చేశారు.

పాలకుర్తి విద్యుదీకరణ

పాలకుర్తి, ఆగస్టు 16

ఇటీవల [illegible] కర్షించబడ్డ [illegible] పథకానికి మొత్తం [illegible] అర్హ యింది

విద్యుదీకరణను ప్రారంభోత్సవం చేసిన జిల్లా కలెక్టరు శ్రీ పి విఠల్ రెడ్డి ప్రసంగిస్తూ బ్యూరాక్రసీ లూరా పనిచేయాలని ఎదుటివారికి విధులు పంజూరుచేయ బడినాయని తెలిపారు

ఈ పథకంకింద రు 65 లక్షలతోపాటు 37 గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తారు.

జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ జె కొండలరావు అధ్యక్షత వహించారు

అనంతరం సమావేశ ఏర్పాటు సంబంధాలు వారు తెలుగుల్లో పర్యటన ప్రదర్శించారు

జానపద సంగీతంలో శిక్షణా కేంద్రం

గ్రామీణ యువజనులకు జానపద సంగీతంలో శిక్షణ ఇచ్చేందుకుగాను ఇటీవల అమ్మలగూడెం లో ఆరు రోజులపాటు వర్క్‌షాప్ నిర్వహించారు

రాష్ట్ర యువజన సేవా డిపార్టుమెంటు వారి ఆధ్వర్యాన ఒక్క షాపు నిర్వహించబడింది.

జిలాకలెక్టరు శ్రీ ప్రసాద్ వర్క్‌షాపును ప్రారంభించారు

పన్నకారు రైతు అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి శ్రీ ముక్కిశ్వర్ అధ్యక్షత వహించారు

యువజన సేవాశాఖ డిప్యూటీ డైరెక్టర్ వాసిరెడ్డి సీతాదేవి జానపద సంగీత ప్రాముఖ్యంపై ప్రసంగించారు.

జిల్లా యువజన సమన్వయకర్త శ్రీ టి నారాయణస్వామి వందన సమర్పణ చేశారు.

మార్కాపురంలో పలచల కార్మికుల సమావేశం

మార్కాపురం ఆగస్టు 17

అరవయేండ్లు దాటబడ్డవున్న ఒప్పందం ముగిసిన తర్వాత వేతనాలు పెంచమని మార్కాపురంలోని పలకల పరిశ్రమల కార్మికులయూనియన్ 1976లో డిమాండ్ చేసింది. అయితే ఫ్యాక్టరీల యజమానులు అంగీకరించనందున ఈ విషయాన్ని లేబర్ డిప్యూటీ కమిషనర్ (గుంటూరు) ఒంగోలులో ఉన్నటువంటి పారిశ్రామిక సంబంధ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు

యూనియన్యం కార్మికుల మధ్య సమస్య పరిష్కారం కాకపోవడంతో సమ్మె నోటీసు యిచ్చారు అనంతరం అగస్టు 12, 13 తేదీలలో అధికార్ల ఎదుట వేతన పెంపు సమస్య పరిష్కారానికి చర్చలు జరిగాయి.

చర్చలలో కుదిరిన ఒప్పందం ప్రకారం 1976 ఆగస్టు 12 వ తేదీనుండి పెరిగిన వేతనాలు అమలులోనికి వస్తాయి

చర్చలలో కుదిరిన ఒప్పందాలు, శ్రీ కార్మికులు మెజారిటీ యించి వైస్‌ప్రెసిడెంట్ చేసినారికి ప్రస్తుతం ఉన్నటువంటి వేతనాలలో 50 శాతం పెరిగాయి పైపింగ్, కటింగ్, బరద పాలిష్ తదితర పనులకు సంబంధించి 33⅓ శాతం వేతనాలు పెరిగాయి సెలవరివేతనాలు 20 శాతం పెరిగాయి ఈ ఒప్పందం రెండు సంవత్సరాలపాటు అమల్లో ఉంటుంది. యూనియన్ ఈ విషయంలో మన విజయం సాధించింది.

కార్మికుల తరపున యూనియన్ అధ్యక్షులు శ్రీ పూల సుబ్బయ్య, ప్రధానకార్యదర్శి శ్రీ ఆర్. చంద్రయ్య, ఉపాధ్యక్షులు శ్రీ మర్రి సుబ్బారా

త్వరలో జిల్లా కాంగ్రెస్ కమిటీల పునర్వ్యవస్థీకరణపై చర్చలు

నూతన అధ్యక్షులు శ్రీ యువలయ్య వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 17

జిల్లాకాంగ్రెస్ కమిటీల పునర్వ్యవస్థీకరణపై రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం త్వరలో చర్చించ బోతున్నట్టు ఏ. పి. సి. సి. నూతన అధ్యక్షులు శ్రీ తాడేపల్లి యువలయ్య విన్న అన్నారు.

అధ్యక్ష పదవి స్వీకరించిన వందత్సవంగా గాంధీ భవన్‌లో ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ కార్యకర్తగా పనిచేసిన తనను ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షునిగా నియమించినందుకు అధిష్టాన వర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం ఈ నెల ఆరవరోజు లేదా వచ్చే నెలలో జరుగుతుందని చెప్పారు.

కాంగ్రెస్ నిర్మాణ వ్యవస్థను పటిష్టం చేయడం, ప్రధాని ప్రకటించిన ఆర్థిక సంస్కరణలకు పటిష్టంగా అమలుపరచడం, ఏ. ఐ. సి. సి. కార్యక్రమం అమలుకు తర్వాత చేపట్టబోతుంటాం రాష్ట్రాభివృద్ధి తర్వాతమ రాష్ట్ర కాంగ్రెస్‌సంస్థ చేపట్టనున్నట్లు శ్రీ యువలయ్య ప్రకటించారు.

పత్రికా విలేకరుల సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నూతన కార్యదర్శులు శ్రీ వి. జానకిరావు, శ్రీ పి. రామచంద్రారెడ్డి, శ్రీ టి. హయగ్రీవాచారి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీశేషగిరిరావులుకూడా హాజరయ్యారు. (పి. పి)

క్యాంపుల్లో లేని రోజుల్లో మంత్రులు ఛాంబర్స్‌లో వుండాలని ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 17

మంత్రులను కలుసు కొనడానికి వచ్చే వారికి వీలుకలిగించే విధంగా మంత్రులు క్యాంపులు లేని రోజుల్లో సచివాలయంలో వారివారి ఛాంబర్స్‌లో వుండాలని మంత్రులను కోరినట్లు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు విన్న పత్రికా విలేకరులకు తెల్పారు.

మంత్రులు రాష్ట్ర రాజధానిలో వున్న రోజుల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, తిరిగి 2 గంటల నుండి 5 గంటల వరకు వుండాలని కోరబడ్డారు.

మన రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా ఐ. పి. ఎస్. ఆఫీసర్ శ్రీ నారాయణరావు హోంశాఖ కార్యదర్శిగా నియమింపబడ్డారని ముఖ్యమంత్రి తెలిపారు.

శ్రీ వి. ఎస్. దివ్యా హెర్బ్ అండ్ న్యూట్స్ కర్మాగారానికి చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్‌గా నియమింపబడ్డారని కూడా తెలియచేశారు.

శ్రీ కె ఎస్. శ్రీనివాస్ యూనివర్సిటీ డైరెక్టర్‌గాను, శ్రీ మల్లూభాస్ సిటీ పోలీస్ కమీషనరుగాను బాధ్యతలు స్వీకరించారు.

'జానపద సాహిత్యం, యువకుల కర్తవ్యం'పై సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 16

జానపద సాహిత్య పరిషత్ ఆధ్వర్యాన శ్రీకృష్ణ దేవరాయ భాషానిలయంలో యిటీవల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరయిన హరి ఆదికేశవులు "జానపద సాహిత్యం-యువకుల కర్తవ్యం" అనే అంశంపై ప్రసంగించారు డాక్టరు నాయని కృష్ణకుమారి అధ్యక్షత వహించారు.

సమావేశకర్త జి.వి. గోపాల్ స్వాగతం పలికారు.

శ్రీమతి సుమిత్రాదేవి జానపద గేయాలపన చేశారు. డాక్టర్ వి. రామారాజు సమావేశానికి హాజరైనవారిలో వున్నారు కార్యదర్శి శ్రీ జి లింగారెడ్డి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

బస్సు ప్రమాదంలో ఒక స్త్రీ మృతి

పెద్దాపురం, ఆగస్టు 17

ఏలేశ్వరం - కాకినాడ ఆర్ టి సి బస్సు కట్టమూరు సమీపాన యీనెల 7 వ తేదీన బారి వరికి వెళ్ళి వస్తున్న కట్టమూరుకు చెందిన గుడేటి ఎర్రమ్మ (40 సం॥)ను ఢీ కొన్నది.

బస్సు కండక్టరు అమెను పెద్దాపురం పోలీస్ స్టేషన్‌కు తీసుకు వెళ్ళారు

పోలీసులు పెద్దాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్ళి ఎతిమా చికిత్స చేయించి కాకినాడ జనరల్ ఆస్పత్రికి చేర్చించారు. అమె అక్కడ మృతి చెందింది పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. (పి. పి)

పాకిస్తానలో వరదలు

కరాచీ ఆగస్టు 16

పాకిస్తాన్‌లో సింధ్ రాష్ట్రంలోని ఇందుస్ నదికి వరదలు వచ్చి ఏడు జిల్లాలకు పైగా గ్రామాలు మునిపోయాయని, వేలాది ఎకరాల పంటలు గుమ్యారవి పేడక్కడ ప్రకటించబడింది

ఎంతో కొనుక

దేవి తాలూకా శివరామపురం గ్రామంలో శ్రీ కుమ్మడి ఏసుదాసయ్యరావు కోనేరు లక్ష్మీ ప్రభావతల వివాహం ఆగస్టు 11 వ తేదీన జరిగింది శ్రీ సూలెంపాటి శేషాచారయ్య ఆధ్యక్షత్వం వహించారు ఈ సందర్భంగా దేవి తాలూకా యువజన సమాఖ్యకు రు. 25 విరాళం యిచ్చారు.

"సామాజిక మార్పుకొరకు విద్య"పై సదస్సు

గుంటూరు, ఆగస్టు 16

అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 40 వ వార్షికోత్సవం సందర్భంగా పట్టణ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యాన స్థానిక 4 వ తరగతి ఉద్యోగుల యూనియన్ కార్యాలయంలో "సామాజిక మార్పుకొరకు విద్య" అనే అంశంపై సదస్సు జరిగింది.

ఎ.సి. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ యస్. బకాక్ అధ్యక్షత వహిస్తూ లౌకిక, సోషలిస్టు సమాజం స్థాపన లక్ష్యంగా మన విద్యా వ్యవస్థను పునర్నిర్మించ వలసిన అవశ్యకత ఎంతైన వుందని, ఆ ఆశయ సాధనకై పుపాధ్యాయులు, విద్యార్థులు అంకితమై కృషిచేయాల్సిందిగా ఉద్బోధించారు.

అనంతరం, పి. జి. సెంటర్ ప్రొఫెసర్ శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, మార్పు అనేది సమాజానికి తప్పనిసరని, మారుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా ప్రస్తుత విద్యావిధానం వుండాలని తెలిపారు.

నేటి పాఠ్య గ్రంథాలలోని వక్రీకరణలను, పరీక్షా విధానంలోని అవకతవకలను తొలగించాలని జిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ ఎ. వెంకట్రావు కోరారు.

ఇంకా శ్రీయుతులు ఈదర భాస్కరరావు, దామెర్ల దామోదరనాయుడు, యస్ వి ప్రసాద్ తదితరులు ప్రసంగించారు.

పట్టణ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ కె కేశరామిరెడ్డి వందన సమర్పణ చేశారు.

పోరాటం వల్ల సమస్యల పరిష్కారం

అప్పరావుపల్లి, ఆగస్టు 14

పోరాడడం వల్లనే రైతుల సమస్యల పరిష్కార మవుతాయని బంగారు తూము పట్టాలు; ఇళ్ళ స్థలాల పట్టాలు, ఋణ సౌకర్యాలు వగైరా సమస్యలపై రైతాంగం; వ్యవసాయ కార్మికులు కలసికట్టుగా పోరాడాలని. మాసుకోట తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ వి. రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈనెల 10 న అప్పరావుపల్లి గ్రామ శాఖ జనరల్‌బాడి సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా కోరారు

మహిళల బి.ఇడి కళాశాల ఏర్పాటుకు విజ్ఞప్తి

రాజమండ్రిలో

రాజమండ్రి ఆగస్టు 16

ఇక్కడ మహిళల బి.ఇడి కళాశాలను ఏర్పాటుచేయడానికి అనుమతింపవలసిందిగా స్థానిక కవేశిత కిశోర విహార ఉన్నత పాఠశాల కార్యవర్గం శ్రీ బి.గంగాజు, డాక్టర్ నాగేశ్వరరావు తదితరులు ముఖ్యమంత్రి, విద్యామంత్రులు ధనశేఖరం వచ్చిన సందర్భంగా వారికి విజ్ఞప్తి చేశారు.

ఇదివరలో 200 మందికి అవకాశమున్న ఇక్కడి ట్రైనింగ్ కళాశాలలో 100 సీట్లకు తగ్గించారని, అందులో 20 శాతం మహిళలకు రేటాయించినందున చాలామంది మహిళలకు సీట్లు లేకుండా అనేక ఇబ్బందులకు గురి కావల్సివస్తున్నదని వారు పేర్కొన్నారు

ఈ విషయాన్ని తన్నక ఎరిగిస్తామని మంత్రులు వారికి హామీ యిచ్చారు.

మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఆత్మకథ గ్రంథాన్ని ఈనెల 10న రాష్ట్రపతి భవన్‌లో ప్రస్తుత రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ ఆవిష్కరించినప్పటి దృశ్యం

బహిరంగంగానే కార్యకలాపాల నిర్వహణ:

స్పెయిన్ కమ్యూనిస్టు పార్టీ ప్రకటన

మాస్కో, ఆగస్టు 17

జాతీయ ప్రజాతంత్రవాదిగా బహిరంగంగానే తన విధ్వంసహిందాలని స్పెయిన్ కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించింది.

కేంద్ర కమిటీ సమావేశానంతరం ఆగస్టు 11 న బిరిబావోలో ఆ పార్టీ అధికారికంగా ప్రకటించింది

పార్టీ ప్రధాన కార్యదర్శి రామన్ మర్మా జనరల్, కమిటీ సభ్యుడు జోస్ యునో లను అరెస్టు చేసిన అనంతరం బిరిబావోలో పోలీసు ప్రధాన కార్యాలయానికి తీసుకు వెళ్ళడం జరిగింది. అయితే జోసే యునోను ఆ రోజే విడుదల చేశారు ఆ మరునటిరోజు రామన్ మర్మా జనరల్‌ను విడుదల చేశారు. వీరిద్దరిని కస్టడీలోకి తీసుకున్నప్పుడు ప్రజల నుండి కొన్ని నిరసనలు వ్యక్తమయ్యాయి.

గత వారం రోమ్‌లో పార్టీ కేంద్రకమిటీబహిరంగ సమావేశానంతరం స్పెయిన్ కమ్యూనిస్టు పార్టీ ప్రముఖనాయకుడు శోలెస్ బర్రురి, ప్రధాన కార్యదర్శి కారిల్లో ఒక ప్రకటన చేస్తూ, 37 సంవత్సరాల అనంతరం పార్టీ యిప్పుడు బహిరంగంగానే పనిచేస్తుందన్నారు. దీర్ఘకాలం బహిష్కరింపబడిన, వారు పెస్టెంబరు మొదటి వారంలో స్పెయిన్‌కు తిరిగి వస్తారని భావింపబడుతోంది.

స్పెయిన్ కమ్యూనిస్టు నాయకులను విడుదల చేయాలని ఉన్నతాధికారులే ఉత్తర్వు చేసినట్లు కొద్దిసేపు నిర్ణయించిన అనంతరం వారిని విడుదల చేయడంవల్ల సృష్టమవుతోంది. అందువల్ల ఇబ్బరి, కాంక్లాలు మాతృదేశానికి తిరిగి వచ్చే సందర్భంగా వారిని అరెస్టు చేయడం జరగదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

అదేరోజున మాడ్రిడ్‌లో ప్రతిపక్ష పార్టీల డెమొక్రటిక్ కాన్వెన్షన్ ఒక ప్రకటన చేస్తూ సంప్రదింపుల ద్వారా, గతంలో పూర్తిగా వేరువడిన పరిస్థితులను సృష్టించడానికి గల మార్గాలపై మొత్తం ప్రతిపక్ష పార్టీల తరపున ప్రభుత్వంతో చర్చలుజరపాలని పేర్కొంది ఈ డెమొక్రాటిక్ ప్రతిపక్షంలో స్పెయిన్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన భాగమై వుంది.

స్పెయిన్ ప్రధానితోను, పలుప్రతిపక్ష పార్టీల నాయకులతో ప్రాథమిక సంప్రదింపులు జరిపిన అనంతరం కాన్వెన్షన్ కార్యవర్గం ఈ ప్రకటనను ఆమోదించింది.

ఇటీవల ప్రభుత్వం రాజకీయ ఖైదీలను ప్రకటించిన క్షమాదానం ప్రాధాన్యతను కార్యవర్గం ఆ ప్రకటనలో అభినందించింది. దేశంలో రాజకీయ ఉద్రిక్తత సడలించివుండిగా అది "ఒక బృహత్తర కర్తవ్య"గా పేర్కొంది (పి. యన్. యస్)

రాష్ట్ర శాసనసభ, శాసనమండలి ప్రోరోగ్

హైదరాబాద్, ఆగస్టు 16

జులై 17వ ప్రారంభమయిన శాసనసభ 17 వ సమావేశాలను జులై 28వ ప్రారంభమయిన శాసనమండలి సమావేశాలను ప్రోరోగ్ చేస్తూన్న రాష్ట్ర గవర్నర్ శ్రీ ఆర్. డి. భండారి నేడాక నోటిఫికేషన్ జారీ చేశారు

పెట్రోలియం ఉత్పత్తుల వాడకం పెరుగుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 17

1976 వ సంవత్సరం మొదటి అడు మాసాల్లో దేశంలో పెట్రోలియం ఉత్పత్తులు అంతకుముందు సంవత్సరం ఇదేకాలంలో ఉపయోగించిన దానికంటే 5 శాతం ఎక్కువ వని నేడు లోక్‌సభలో తెలిపారు.

ఖమ్మం, ప్రకాశంజిల్లా కలెక్టర్లకు రైతు సంఘాల మెమొరాండాలు

(విశాలాంధ్ర విలేకరి)

ఖమ్మం, ఆగస్టు 16

అఖిలభారత రైతు సంఘం యిచ్చిన పిలుపుపైన ఖమ్మంజిల్లాలో 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు జరుగుతున్న తీరు, రైతుల కోర్కెలపైన యీనెల 9 వ తేదీన ఖమ్మంజిల్లా రైతుసంఘం తరపున జిల్లా కలెక్టరుకు కోర్కెల పత్రాన్ని సమర్పించి చర్చలు జరిపారు.

కోర్కెల పత్రం సమర్పించిన వారిలో జిల్లా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ కన్నాటి కృష్ణయ్య, కార్యదర్శి శ్రీ రేళ్ళచెన్నారెడ్డి భద్రాచలం డివిజన్ రైతు నాయకులు శ్రీ యం. జయరామిరెడ్డి, ఖమ్మం తాలూకా రైతు సంఘ కార్యదర్శి శ్రీ సామినేని నారాయణ ప్రభృతులు వున్నారు.

సుదీర్ఘమైన కోర్కెల పత్రంలోని అంశాలన్నిటిని జిల్లాకలెక్టర్ శ్రీ ఏ వి ఆర్ కె. ప్రసాద్ చదువుకొని, దానిలోని అంశాలపైన వివరంగా చర్చలు జరిపి, వాటిని అమలు పర్చేందుకు తన శాయశక్తులా కృషిసల్పుతానని దీన్ని ప్రభుత్వానికి కూడా పంపుతానని తాత్కాలం చేశారు రైతులకు అవసరమైన ఉత్పత్తి పాదనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు సరఫరాకు ధరలు నిర్ణయించడంలో ప్రభుత్వం యింకా వెనుకాడు తున్నందున గత్త వ్యాపార సంస్థలు అధికలాభాలు గడిస్తున్నాయని ఆ పత్రంలో పేర్కొన్నారు.

ప్రభుత్వమూలు పంపకం విషయంలో పరిశీలనలో సరుపం, అన్నాడగూడెం, బిలుపాడు, గోవిందాపురం ఖమ్మంతాలూకా కొత్తగూడెం, మెడిదెలి, నుబ్బవీడు, రాజారం, రమణరపాలెం, కాకరలాయి, పాకపాడు, వేలకొండినల్లి, నాచేపల్లి, వాగిలిగొంది, పినమునగాల, గోపారం, ఈర్లపుడి, వంగిడి బైరవునిపల్లి, గొల్లపల్లి మొదలైన గ్రామాలలో 4 వేల యకరాల బందోబస్తు పేరకకు వచ్చాయన్నారు.

ఇలెందు, కొత్తగూడెం బూర్గంపాడు, పత్తువరి తాలూకాల్లోని భూదాన్ డివిజన్‌లోని గ్రామాలుకూడా ఉపహరించారు.

ఒంగోలు తాలూకా

ఒంగోలు తాలూకా రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యాన యీ నెల 9న ప్రకాశంజిల్లా కలెక్టరుకు మెమోరాండం సమర్పించబడింది.

రైతు సంఘం అధ్యక్షుడు శ్రీ వెంకయ్య కార్యదర్శి శ్రీ మన్నే వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మికసంఘం అధ్యక్షుడు శ్రీ అయ్యన్న, కార్యదర్శి శ్రీ ఎద్దు సుబ్బారావు జిల్లా కార్యదర్శి శ్రీ మిడతల వెంకట సుబ్బయ్య నాయకత్వాన 25 మంది రాయబారం పోయారు.

మెమోరాండంలో రైతులకు గిట్టుబాటు ధరలు, పంటల బీమా పథకం, వాణిజ్య పన్నుల రద్దు పొగాకు పంటకు అమోనియా సల్ఫేటు తక్షణంగా సప్లయి, కౌలుదార నిర్మాణం, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల అమలు, బంజర్లు, ఇళ్ళ స్థలాలు తదితర అంశాల గూర్చి వివరమైన ప్రతిపాదనలు చేశారు.

ప్రధాని ఉద్ఘాటన

(1వ పేజీ తరువాయి)

మన్నేర కాంతిని పారించుకోవాలి. ఉమ్మడి కృషి సమైక్య దృక్పథం ద్వారా మన్నేర కాంతిని అందరి శ్రేయస్సు పారించాలి ఆది మన ముందున్న అవకాశం అని ఆమె వివరించారు.

శ్రీమతి గాంధీ తమ ప్రసంగంలో అలీన ఉద్యమ చరిత్రకు వివరిస్తూ పలుదేశాల్లో జాతీయోద్యమాల్లో యిది రూపొందించిందని అన్నారు.

ప్రత్యన్న యుద్ధం అంతమైంది. కాని దాని అవశేషాలు సంగతేమిటి, పరస్పరాలు అంతమైందికాని దానివల్లకలిగిన దుష్పరిణామాలు సంగతేమిటి: అని ప్రధాని ప్రశ్నించారు.

పైనిక ఖర్చు తగ్గడం కన్నా దాని విస్తరణ జరుగుతున్నది, అధికార మౌన్యత ఏర్పడుతుందనే హామీతో ఇటువంటి ధోరణి అసు సమర్థించడం జరుగుతున్నది, హిందూ మహా సముద్ర తీరదేశాలన్నీ హిందూమహాసముద్రం శాంతి మండలంగా వుండాలని కోరుకుంటుండగా పైనిక సామర్థ్యం ఏర్పాటు చేసే దానికి అందోళన కలిగిస్తున్నారని ప్రధాని అన్నారు.

నిజమైన స్వాతంత్ర్యసాధనను ఒడిదుడుకులు లేని ప్రపంచ సమాజ సృష్టికి నూతన ఆదర్శాలు, మానవజాతి విముక్తి అనే పదానికి నూతనస్ఫూర్తి, జాతీయ పురోగమనానికి నూతన పథకం రూపొందించాలని అలీనఉద్యమానికి విజ్ఞప్తిచేస్తూ ప్రధాని తమ ప్రసంగం ముగించారు

నూతన ప్రతినిధివర్గాలకు స్వాగతం

విజయాలు సాధించిన విముక్తి ఉద్యమాల నూతన నాయకులను, జాతి నిర్మాణాలను సమావేశంలో చూస్తున్న తనకు ఎంతో సంతోషంగా వున్నదని ప్రధాని తొలుత తమ ప్రసంగంలో ప్రత్యేక ప్రాధాన్యత నిచ్చి పేర్కొన్నారు.

అంగోలా, కేపవర్డే కొమొరోస్, ఉత్తర కొరియా, గినిబిసావ్, మాల్టీవులు, మొజాంబిక్, సమోవా, సావోటోమి, ప్రిన్సిపి, సెషెల్స్, పాలస్తీనా విమోచనా సంస్థ ప్రతినిధులకు స్వాగతం పలికారు:

నియంత్రం పోషలిస్టు రిపబ్లిక్ ప్రతినిధి వర్గాన్ని సమావేశంలో చూస్తున్నందుకు తమకు ఎంతగానో సంతృప్తికరంగావుందని ప్రధాని ప్రత్యేకంగా పేర్కొన్నారు.

"ఆసియాలోని ఆ ప్రాంతంలోని ప్రజలు (వియత్నాం) సాధించిన చరిత్రాత్మకమైన విజయం, వియత్నాం పునరేకీకరణ ఎంతో సంతోషాన్ని కల్గిస్తున్నాయి" అని ప్రధాని అన్నారు.

కత్తిద్వ్యాపారికి తరిపశిక్ష

ఒంగోలు, ఆగస్టు 17

ఒంగోలు వ్యాప్తుల్లు, వర్తకులు శ్రీయుతులు అప్పు మదిరసనం, పురిపాటి రామనాథం అను వారలు మూడేళ్ళ ఫోక్ ఫేట్ అని చెప్పి ఉన్న అమ్మినందుకుగాను ఒంగోలు ఒకటవ అదనపు యస్. జి శ్రీ సి. హెచ్ చక్రపాణి శేషు నమోదు చేయగా ఒంగోలు అదనపుజిల్లా మునసబు మేజిస్ట్రేటు శ్రీ టి. యస్ సుబ్రహ్మణ్యం విచారించి ముద్దాయిలకు ఒక్కొక్కరికి 5 మాసాలు కఠిన శిక్ష విధించారు.

శ్రీ రఘురామయ్య 65 వ జన్మదినోత్సవం

శ్రీ కొత్తపల్లి రఘురామయ్య 65 వ జన్మదినోత్సవం యీ నెల 7 వ తేదీన ఒంగోలు వి. వి యం కళాశాల ఆవరణలో శ్రీ వి. సి. శేషగిరిరావు అధ్యక్షతన జరిగింది.

వి. వి. యం. కళాశాల అధ్యక్షులు శ్రీ కత్తుల సత్యనారాయణ స్వాగతము పలికారు.

జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గుండవరపు వెంకటరామస్వామి చౌదరి ప్రసంగిస్తూ రాష్ట్రం, దేశ పురోభివృద్ధికై శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలు జరుపుటకు శ్రీ రఘురామయ్య చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని అన్నారు.

జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ శ్రీ రఘురామయ్య పోగాకు, వ్రత్తిరైతులకు, వ్యాపారస్తులకు వారి వారి సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేశారన్నారు.

తదుపరి శ్రీయుతులు అడిపూడి వెంకటసుబ్బారావు, దాలమంతిమని తదితరులు శ్రీ రఘురామయ్య గుణగణాలను గురించి మాట్లాడారు. (పి. పి.)

పి. జి. సెంటర్లకు విద్యా ప్లానింగ్ బోర్డులు

రాష్ట్ర గవర్నర్ చే నిబంధనలు జారీ

హైదరాబాద్, ఆగస్టు 17

ఆంధ్రప్రదేశ్‌లోని పరంగల్, గుంటూరు, అనంతపురం పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాల నిర్వహణకు సంబంధించిన నిబంధనలను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఇటీవల జారీచేశారు.

ఆ నిబంధనల ప్రకారం పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రం డైరెక్టర్ విద్యాసంస్థల ప్రధాన శాఖ లో జాయింట్ డైరెక్టర్ గా ఉంటారు. బోర్డు సభ్యుల్లో ఒకరిని విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషన్ చైర్మన్ నియమిస్తారు ఆ కేంద్రానికి చెందని యితర ప్రొఫెసర్లు, వివిధ శాఖాధిపతులు, ఆ కేంద్రంలోని కోర్సులకు సంబంధించిన విశ్వవిద్యాలయంలో శాఖాధిపతులు, డీన్లు, జిల్లాకలెక్టర్, ధార్మాదాయ నియమించిన ముగ్గురు ఉన్నత విద్యావంతులు పై బోర్డులో సభ్యులుగా ఉంటారు.

కార్యనిర్వాహక మండలికి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ చైర్మన్‌గా ఉంటారు. పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రం డైరెక్టర్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఆ మండలిలో ఇంకా పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రం ప్రిన్సిపాల్, ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్, ప్రభుత్వ అధికారి, విద్యాశాఖ కార్యదర్శులు, ఛాన్సలర్ చే నియమింపబడిన నలుగురు సభ్యులు ఛాన్సలర్ చే నియమింపబడిన పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రం, విశ్వవిద్యాలయంనుండి ప్రొఫెసర్లు ఉంటారు.

విశ్వవిద్యాలయాలు బోర్డు కార్య నిర్వాహక వర్గ మండలం పదవీ కాలం అని రూపొందించబడి నప్పటినుండి మూడు సంవత్సరాలు పనిచేస్తాయి (పి పి)

జూనియర్ కాలేజీ టీచర్లకు 12 రోజుల కోర్సు

(విశాలాంధ్ర విలేకరి)

తిరుపతి, ఆగస్టు 17

జూనియర్ కళాశాల టీచర్లకు బోధన పద్ధతులు(మెథడాలజీ)పై 12రోజుల కోర్సును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు శ్రీరామచంద్రన్ తెలిపారు.

ఆయన పత్రికావిలేకరులకు పైవిషయం తెలుపుతూ మొదట ఈ కోర్సును హైదరాబాద్, నిజామాబాద్‌లలో నిర్వహిస్తారని, అనంతరం మరో రెండు కేంద్రాల్లో ఏర్పాటు చేస్తారని కూడా చెప్పారు.

పార్టీ శాసన సభ్యుడు శ్రీ బుజబాకికూడా

పార్టీ శాసన సభ్యుడు శ్రీ బుజబాకికూడా గిరిజన సమస్యపై ఆ పార్టీ విధానంలో విభేదించి దానికి రాజీనామా చేశారు. (పి. యన్. యస్.)

తమ్మిలు

గుండ్లపల్లెరు కేంద్రంగా తాలూకా అవశ్యకత

మహాశయా :

పరిపాలనా సౌలభ్యం కొరకు యిప్పుడున్న తాలూకా, పోస్టాఫీసర్స్‌ను ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించడంచేసిన్లు, అందులో గుడిబాడ తాలూకాను లోకాపల్ బ్లాక్: నాన్ బ్లాకులు పరిధిలో రెండు తాలూకాలుగా విభజించినట్లు తెలుస్తున్నది.

గుడిబాడ పట్టణం నుండి తాలూకా గ్రామాలన్నింటికీ ప్రయాణ సౌకర్యలుండడం యేగాక జనాల ప్రాతిపదిక మీదగాని, మరే యితర కారణాల వల్లగాని యీ తాలూకాను విభజించే యెడల గుడిబాడ తరువాత అన్నింటా పరిశీలనగే గుండ్లపల్లెరు నూతన తాలూకా కేంద్ర మగుట సముచితం.

గుడిబాడ, బందరు తాలూకాలకు సంబంధించిన చాలా గ్రామాలకు గుండ్లపల్లెరు వ్యాపార కేంద్రం వారికి కాల్వలు, అనేక రహదార్లు, ముఖ్యంగా రైలుమార్గంవుంది, ప్రయాణ సౌకర్యం గలిగి డిగ్రీ కళాశాలవున్న గ్రామంలో తాలూకాలో ఉండకోటి లేదు రైతుమిలాన కేంద్రమైనే గాక, కోడిగుడ్ల పుట్టి తిలోను, పాడి పశువుల అభివృద్ధిలోను పెరుగాంచింది. ఇంకా పిల్లల్కి సబ్‌డివిజన్, అనుస్థతులు, పెరిలోను ఎస్కేంజి వున్నాయి.

కనుక కృష్ణపురం, కోనాపి గ్రామాలను గుండ్లపల్లెరుతో కలిపి మున్సిపాల్టీగా ఏర్పాటు చేస్తే గుండ్లపల్లెరు సకల సౌకర్యాలగల నూతన తాలూకా కేంద్రం కాకలదు.

ఇట్లు
కోట రంగారావు
గుండ్లపల్లెరు.

రుద్రపాకలో సబ్ పోస్టాఫీస్

మహాశయా :

కృష్ణాజిల్లా గుడివాడ సబ్-డివిజన్ రుద్రపాక గ్రామంలో విద్యాప్రభుత్వ కార్యాలయాలున్నా ప్రస్తుతంవున్న ఇ. డి. సబ్-పోస్టాఫీసు ప్రజల అవసరాలను తీర్చలేక పోతున్నది. అనేక గ్రామాలకు కేంద్రం కూడా అది.

నెనుకబడిన కాలేరు ప్రాంతంలో కమ్యూనికేషన్ల విస్తరణ చాలా అవసరం.

కనుక పై జనసేద్రపాకలో సబ్-పోస్టాఫీసును నెలకొల్పవలసిందిగా పోస్టుమాస్టర్ జనరలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు,
పిన్నమనేని భూపతి రాయుడు
గ్రామ సర్పంచ్ - రుద్రపాక.

మరో వసతి చూపించి గుడిసెలు తీయించండి

మహాశయా :

పశ్చిమగోదావరిజిల్లా తణుకు తాలూకా పెనుగొండ, మార్టేరు మధ్య హైవేరోడ్డు మార్జిన్‌లో పేదలు గుడిసెలు వేసుకొని చాలాకాలంగా కాపురముంటున్నారు వీరంతా (యానాది, ఉప్పర, రజక, నాయీబ్రాహ్మణ, ఎరుకల, చెంచు మొదలైన) ఆర్థికంగా వెనుకబడిన, బలహీనవర్గాలవారు.

ఇటీవల కలెక్టరుగారి ఉత్తర్వు ప్రకారం రోడ్లు ప్రక్కనగల గుడిసెలు తొలగించాలని అధికార్లు వత్తిడిచేస్తున్నారు. కొన్ని గుడిసెలు పీకివేశారు కూడా

ఇరవై అంగలాల ప్రదానమైనదిగా పేదలకు యిచ్చబడ్డ ఈ తణుకులో రహదారికి ఎటువైపైన అక్రమం లేని యీ గుడిసెలు తొలగించడం అవాంతరి, మిగులు భూమి యీ గుడిసెల వాసులకు యిచ్చిన తర్వాతనే యీ గుడిసెలు తొలగించితే పేద కుటుంబాలు తుడుచబడతాయని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు
అరటగడ్ల రోమేశ్వర రావు
అధ్యక్షులు
తణుకు తాలూకా సిపి ఎంప్లాయీస్ యూనియన్ - పెనుగొండ.

శృంగవృక్షం రైల్వే ప్లాట్‌ఫారంపైపాట్లుతప్పవా?

మహాశయా :

పశ్చిమగోదావరిజిల్లా భీమవరం తాలూకా శృంగవృక్షం రైల్వే స్టేషన్ భీమవరం, విజయవాడ, నరసాపురం పెక్షన్‌లో గల రైల్వే స్టేషన్‌లలో చాలా ముఖ్యమైంది. వ్యాపార కేంద్రం కూడా.

రోజుకు 5 6 వందల మంది ప్రయాణీకులు భీమవరం విజయవాడ, పాలకొల్లు నరసాపురం పట్టణాలకు ఇక్కడ నుండి ప్రయాణం చేస్తుంటారు.

కానీ యిక్కడ రైల్వే ప్రయాణీకులకు ఏ మాత్రం సౌకర్యాలు లేవు

స్టేషనుగాని, ప్రయాణీకుల హాలుగాని, చివరకు వున్న ప్లాటిఫారంకు లైట్లుగాని లేవు. మరుగుదొడ్డి అసలేలేదు - వర్షానికి తలదాచుకునే వీలులేదు. రాత్రులందు రైలు దిగి చీకట్లో పడిపోవటాలుకూడా మామూలే.

కనుక రైల్వే అధికారులు స్టేషన్ కట్టడం ఇదిగో - అదిగో అనే కాలయాపన మాని, ప్రయాణీకులకు సౌకర్యాలు కలిగించాల్సిందిగా కోరుతున్నారు.

ఇట్లు
పోలా మల్లేశ్వరరావు
శృంగవృక్షం.

పాఠ్య పుస్తకాల కొరత: వాస్తవ పరిస్థితి

మహాశయా:

పాఠ్యపుస్తకాల కొరత విషయంలో యీ సంవత్సరం ఎన్నడూలేనంత అలజడి ఎర్పడింది ఇప్పటికి సుమారు నెల రోజుల నుండి వాస్తవంగా అమ్మవు పుస్తకాలులేవు. జూన్ నెలలో అమ్మిన పుస్తకాలు 100 కి 10 మందికికూడా చాలవు

నిజాబాద్జిల్లాలో వున్న ప్రాంతీయ విక్రయ కేంద్రంగా నిజామాబాద్, శ్రీకాకుళం జిల్లాలో సుమారు 200 విక్రేతలకు పుస్తకాలు సరఫరా చేయవలసివుంది.

ఒకటి, రెండు తరగతులకు జాతకాలు 200 కాపీలు చొప్పున, 3 నుండి 7 వ తరగతి వరకు 50 జతల చొప్పున, 8, 9, 10 తరగతులు 15 జతలు చొప్పున, సరఫరా చేయటం జరిగింది. 8, 9, 10 తరగతులు

రేడియో

గురువారం ఆగస్టు 19
శక 1898 శ్రావణ 28

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కి. హెం)

6.00వందేమాతరం; 6.10భక్తిరంజని; పుణ్యవతి కనకమ్మ కథలు: 6.55 కవితాంజలి; 7.15 చైతన్య రథం; 7.30 చిత్రసీమ; 8.25 జ్యోతిష్యం; 11.45 ఉన్నత పాఠశాలకు: 12.05 ప్రవచనం వీణానాదం- 12.20 హిందీ పాఠం: 1.00 చిత్రసీమ, 2.10 ఉన్నత పాఠశాలకు: 5.30 సంస్కృత వరిక్షయం: 7.45 ఈనాటి విషయం: 8.00 వరకట్నం వద్దు - నాటిక: 8.15 పదాలు - కె శేషుబాయి ఎన్. వి రాజ్యలక్ష్మి: 8.30 చిత్తగింపవలెను: 8.45 జానపద గేయాలు - కృష్ణమూర్తి పాటలు: 9.30 మధ్యలో మానవుడు - ప్రత్యేక నాటకం: 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (841 కి. హెం)

6.00 వందే మాతరం, సుప్రభాతం; ప్రసార విశేషాలు: 6.10 భక్తి రంజని; దేశభక్తి గేయం, తరంగాలు, సమ్మతిగీతాలు 7.15 చైతన్య రథం: 7.30 సంగీత శిక్షణ (జూనియర్లకు): 7.45 చిత్ర తరంగిణి: 8.25 కొత్త పలుకు 11.45 ఉన్నత పాఠశాలకు; 12.05 అముదాలవల్లి వెంకట నరసింహ - నాదస్వరం: 1.00 చిత్రతరంగిణి: 2.10 ఉన్నత పాఠశాలకు. 5.30 సంస్కృత వరిక్షయం: 6.35 సిద్ధేశ్వరీదేవి - గానం: 6.50 యువవాణి: 7.45 హైదరాబాదు వలె 8.00 నాటిక 8.15 పద్య పఠనం. 8.30 పొన్నా - పొగడ: 8.30 ప్రత్యేక నాటకం, 10.30 ప్రసార సమాప్తి

విశాఖపట్టణం

322.6 మీ. (938 కి. హెం)

ప్రసారము I

6.00 వందే మాతరం. సుప్రభాతం; 6.05 భక్తిరంజని-శ్రీనింహాచల శ్రీవరహలక్ష్మీ నృసింహ సుప్రభాతం, పుష్పాంజలి - భక్తిగీతాలు 7.45 ఆరాధన - హిందీ భక్తి గీతాలు.

ప్రసారం-II

12.05 మధుసుందరి: 1.00 ఎ. కె సి నటరాజన్ - క్లారినెట్.

(I, II ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె)

ప్రసారము III

5.45 వాద్యగోష్ఠి: 6.50 ఉషఃకాంతులు: 8.00 నాటిక: 8.30 వ్యవహారిక: 9.30 ప్రత్యేక నాటకం: 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

కడప

(333.3 మీ. 900 కి. హెం)

ప్రసారము I

6.00 వందేమాతరం: సుప్రభాతం; 6.10 భక్తి రంజని: సదాశివ బ్రహ్మేంద్ర కీర్తనలు, పురందరదాసు కీర్తనలు, 7.30 కర్ణాటక సంగీతం. వి. ఎస్ నారాయణన్ - వయొలిన్; 8.30 చిత్రమంజరి: వగవట్టిన వెదురు, రాజకోట రహస్యం. టక్కరి దొంగ - టక్కరి చుక్క, శ్రీకృష్ణవిజయం బాబు, చీకటి వెలుగులు, దొంగబాబు, ఏకవీర.

ప్రసారము II

12.05 చిత్రహారి: పుల్లమ్మ కథ మంచి: 1.00 కర్ణాటక సంగీతం - వి.ఎస్ నారాయణన్ - వయొలిన్.

ప్రసారము III

5.45 సుధుస్వృతి - ఏకవీర, దొంగ రాముడు, దాగుడు మూతలు చరంజీవులు: 8.15 దా॥ నటరాజ రామచంద్రయ్య కథానిక.

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

ఆయింట్ మెంట్
GERMSKUTTER
లోషన్ తామర దురద గజ్జిలకు
GERMSKUTTER
బట్టలకు మరకలు రాకుండా
BHOGILAL PREMCHAND & CO. BOMBAY-2

వివిధరాష్ట్రాల రాజధానుల్లో స్వాతంత్ర్య దినోత్సవాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 17

దేశంలోని వివిధ రాష్ట్రాల రాజధానుల్లోనూ, యితర కేంద్రాల్లోనూ మొన్న 30వ స్వాతంత్ర్య దినోత్సవాలు వైభవంగా జరిగాయి

గవర్నర్లు, ముఖ్యమంత్రులు జాతీయ పతాకావిష్కరణలు చేశారు అత్యవసర పరిస్థితివల్ల కలిగిన పరిణామాలను పరామర్శిస్తూ నూతన ఆర్థిక కార్యక్రమం అమలుకై మరింత దృఢదీక్షతో కృషి చేయాలని పేర్కొన్నారు

ఉత్తరప్రదేశ్‌లో

ఉత్తరప్రదేశ్‌లో నిన్న జాతీయ జెండాలు ఆవిష్కరణలోనూ, ప్రభాతఫేరీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి

రాజధానిలోని రాజభవన్ వద్ద గవర్నర్ డాక్టర్ యం. చెన్నారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ తివారీ ఆయన మంత్రివర్గ సభ్యులు, యితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

కేరళలో

20 అంశాల కార్యక్రమం అమలులో పాలొనడం ద్వారా జాతికి పటిష్ఠం చేయవలసిందిగా కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి అచ్యుతమేనన్ నిన్న తిరువనంతపురంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయజెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన పైవిధంగా అన్నారు

సోషలిజం సాధనకై జరుగుతున్నపోరాటంలో ఈ కార్యక్రమం ప్రధాన పుట్టంగా అయన పేర్కొన్నారు.

తమిళనాడులో

నిన్న ఉదయం పెయింట్ జార్జికోట వద్ద తమిళనాడు గవర్నర్ శ్రీ మోహన్ లాల్ సుఖాడియా జాతీయ జెండాను ఎగురవేశారు

పశ్చిమ బెంగాల్‌లో

20 అంశాల కార్యక్రమం అమలుకు కృషి చేయవలసిందిగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థశంకర్ రే నిన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు

షాహీద్ మినార్ మైదానంలో ప్రవేశపెట్టిన అధ్యక్షాన జరిపిన ప్రదర్శన సద్దేశించి ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు

మిజోరాంలో

ఢిల్లీ ఒప్పందం అనంతరం మిజోరాంలో శాంతి తిరిగి నెలకొందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సిహెచ్. చుంగా పేర్కొన్నారు.

నిన్న ఐజాల్‌లో స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా జరిగిన ప్రదర్శన సద్దేశించి ప్రసంగిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం 12 వేల మందికి పైగా ఉపాధి కల్పించిందని పేర్కొన్నారు.

జమ్మూ - కాశ్మీర్‌లో

ఇటీవల పరదేశ సంభవించి తీవ్రనష్టం జరిగిన నేపథ్యంలో జమ్మూ - కాశ్మీర్‌లో నిన్న స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగాయి.

గవర్నర్ శ్రీ జూ సాంప్రదాయకంగా ఈ ఉత్సవంలో పాల్గొన లేదు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆరోజుకు సంబంధించిన అన్ని వినోద కార్యక్రమాలు రద్దయ్యాయి.

ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్లా జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఒరిస్సాలో

ఒరిస్సాలో స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగాయి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీమతి నందినీసత్పథి భువనేశ్వరిలో రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దిన ప్రదర్శనలో శాల్యూట్ స్వీకరించారు.

అస్సాంలో

అస్సాంలో ఉత్సవ ప్రదర్శనలు, పిల్లల క్రీడలు, పిల్లలకు ఉచితంగా సినిమా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి రాష్ట్ర నాయకులు వివిధ ఉత్సవాలలో జాతీయ జెండాలను ఎగురవేశారు గౌహతిలో హోం మంత్రి శ్రీ పైకియా జెండాను ఎగురవేశారు.

మేఘాలయలో

మేఘాలయలో నిన్న స్వాతంత్ర్యదినోత్సవాలు జరిగాయి

పశ్చిమ బెంగాల్‌లో

బొంబాయిలోని పరేలాయంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యస్. బి చవాన్ జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం జరిగిన సమావేశంలో ప్రసంగించారు.

త్రిపురలో

త్రిపురలో స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఆకర్షణీయమైన ప్రదర్శనలు జరిగాయి ముఖ్యమంత్రి శ్రీ నృపెన్ చక్రవర్తి గుప్తా పై విధంగా అన్నారు

ఉత్తరప్రదేశ్‌లో

ఉత్తరప్రదేశ్‌లో నిన్న జాతీయ జెండాలు ఆవిష్కరణలోనూ, ప్రభాతఫేరీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి

రాజధానిలోని రాజభవన్ వద్ద గవర్నర్ డాక్టర్ యం. చెన్నారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ తివారీ ఆయన మంత్రివర్గ సభ్యులు, యితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

కేరళలో

20 అంశాల కార్యక్రమం అమలులో పాలొనడం ద్వారా జాతికి పటిష్ఠం చేయవలసిందిగా కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి అచ్యుతమేనన్ నిన్న తిరువనంతపురంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయజెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన పైవిధంగా అన్నారు

సోషలిజం సాధనకై జరుగుతున్నపోరాటంలో ఈ కార్యక్రమం ప్రధాన పుట్టంగా అయన పేర్కొన్నారు.

తమిళనాడులో

నిన్న ఉదయం పెయింట్ జార్జికోట వద్ద తమిళనాడు గవర్నర్ శ్రీ మోహన్ లాల్ సుఖాడియా జాతీయ జెండాను ఎగురవేశారు

పశ్చిమ బెంగాల్‌లో

20 అంశాల కార్యక్రమం అమలుకు కృషి చేయవలసిందిగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థశంకర్ రే నిన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు

షాహీద్ మినార్ మైదానంలో ప్రవేశపెట్టిన అధ్యక్షాన జరిపిన ప్రదర్శన సద్దేశించి ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు

మిజోరాంలో

ఢిల్లీ ఒప్పందం అనంతరం మిజోరాంలో శాంతి తిరిగి నెలకొందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సిహెచ్. చుంగా పేర్కొన్నారు.

నిన్న ఐజాల్‌లో స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా జరిగిన ప్రదర్శన సద్దేశించి ప్రసంగిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం 12 వేల మందికి పైగా ఉపాధి కల్పించిందని పేర్కొన్నారు.

జమ్మూ - కాశ్మీర్‌లో

ఇటీవల వరదల సంభవించి తీవ్రనష్టం జరిగిన నేపథ్యంలో జమ్మూ - కాశ్మీర్‌లో నిన్న స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగాయి.

గవర్నర్ శ్రీ జూ సాంప్రదాయకంగా ఈ ఉత్సవంలో పాల్గొన లేదు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆరోజుకు సంబంధించిన అన్ని వినోద కార్యక్రమాలు రద్దయ్యాయి.

ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్లా జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఒరిస్సాలో

ఒరిస్సాలో స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగాయి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీమతి నందినీసత్పథి భువనేశ్వరిలో రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దిన ప్రదర్శనలో శాల్యూట్ స్వీకరించారు.

అస్సాంలో

అస్సాంలో ఉత్సవ ప్రదర్శనలు, పిల్లల క్రీడలు, పిల్లలకు ఉచితంగా సినిమా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి రాష్ట్ర నాయకులు వివిధ ఉత్సవాలలో జాతీయ జెండాలను ఎగురవేశారు గౌహతిలో హోం మంత్రి శ్రీ పైకియా జెండాను ఎగురవేశారు.

ఏపూరులో

పాట్నాలోని గాంధీ మైదానంలో బీహార్ ముఖ్యమంత్రి శ్రీ జగన్నాథ్ మిశ్రా జాతీయ జెండాను ఎగురవేశారు.

మహారాష్ట్రలో

బొంబాయిలోని పరేలాయంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యస్. బి చవాన్ జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం జరిగిన సమావేశంలో ప్రసంగించారు.

త్రిపురలో

త్రిపురలో స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఆకర్షణీయమైన ప్రదర్శనలు జరిగాయి ముఖ్యమంత్రి శ్రీ నృపెన్ చక్రవర్తి గుప్తా పై విధంగా అన్నారు

సిక్కింలో

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గాంగ్‌టక్‌లో జరిగిన ప్రదర్శనలో ముఖ్యమంత్రి శ్రీ కాజీలెండప్ దోర్జీ ప్రసంగించారు.

గ్రంథావిష్కరణ

మచిలీపట్నం ఆగస్టు 16

వందిన పాహితి సమాజ 14, 15 ప్రచురణలు - శ్రీమతి అక్కిరాజు పద్మావతి బాబూరావు నవల 'న్యాయ', శ్రీ కీలా వీర్రాజు కథా సంపుటి 'ఊడ పీడ్కోలు చెప్పింది' - ఆవిష్కరణ ఎళ్ళ యిటీవల స్థానిక పురమందిరంలో జరిగింది. సభకు కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ డి. సి. వెంకట సుబ్బన్న అధ్యక్షత వహించారు సుప్రసిద్ధ రచయిత, విమర్శకుడు డా॥ అక్కిరాజు రమాపతిరావు (మంజుశ్రీ), 'రమ్య కథా కవయిత్రి' డా॥ కె. వి. కృష్ణకుమారి - పై పుస్తకాలను ఆవిష్కరించారు డా॥ పి. వెంకటేశ్వర్లు శ్రీ మహమ్మద్ నసీరుద్దీన్ - వివిధ సాహిత్య విషయాలు గురించి ప్రసంగించారు తొలుత సమాజ ప్రధాన కార్యదర్శి శ్రీ విహారి స్వాగతం పలికారు. శ్రీ యం. రామలింగేశ్వరరావు ప్రార్థన గీతం ఆలపించారు: పశ్చాత్తరం 'ధ్వన్యనుకరణ చక్రవర్తి' శ్రీ రాజశేఖరపాండే 1011 నమిషాలు ప్రదర్శన జరిగింది సమాజ కార్యదర్శి శ్రీ పుట్టాడ తిక్కన్నసోమయాజి వందన సమర్పణతో సభ ముగిసింది.

తణుకులో ఇస్కస్ శాంతిసంఘీభావ సంఘం సంయుక్త సమావేశం

తణుకు, ఆగస్టు 16

ఈ నెల 9 న పట్టణ లాల్-సోవియట్ సాంస్కృతిక సంఘం - శాలూకా శాంతి సంఘీభావ సంఘాల సంయుక్తసమావేశం తణుకు రాజేంద్రభవనంలో శ్రీతల్లా అప్పారావు అధ్యక్షతన జరిగింది.

ప్రారంభంలో పట్టణ ఇస్కస్ కార్యదర్శి డా. సంవర శేషగిరిరావు ఇస్కస్ కార్యకలాపాలను గురించి, శాలూకాశాంతి సంఘకార్యదర్శి శ్రీ ఈమని సోమేశ్వరరావు సంఘ నిర్మాణంగురించి రిపోర్టుయిచ్చారు.

ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ తల్లాప్రగడ సత్యనారాయణమూర్తి (లెక్చరర్, (అనకాపల్లి) సోవియట్‌తో మన దేశానికి ఏర్పడిన సంబంధ, సాంస్కృతిక సాంకేతిక రంగాలు, అందుకు తగిన పరిస్థితులను వివరంగా మాట్లాడారు.

రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ సంకు అప్పారావు మాట్లాడుతూ అణ్వాయుధాల ప్రమాదం నుండి ప్రపంచాన్ని రక్షించడానికి ప్రపంచశాంతి, అత్యవసర మైందని లాల్-సోవియట్ స్నేహ సహకార సంధి అసియా భద్రతకు, ప్రపంచశాంతికి దోహదం చేసిందనీ వివరించారు. శాంతి సంఘాలను నేడు గ్రామాలకి విస్తరించాల్సిన అవసరాన్ని వివరించారు.

అనంతరం, జిల్లా శాంతి సంఘీభావ సంఘ అధ్యక్షులు శ్రీ అత్తులూరి పరమేశ్వరరావు శాంతిసంఘ నిర్మాణావశ్యకతను అభివృద్ధి సహోపకరణ గురించి, లాల్-సోవియట్ ఒప్పంద రజత వార్షికోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.

శాలూకా శాంతిసంఘ సహాయ కార్యదర్శి శ్రీ భూపతి అరుణ్ కుమార్, శాలూకా కమిటీకి ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు వి. నరసింహారావు, నల్లమిలి శ్రీనివాసరెడ్డిలను 10 మంది సభ్యులను కో-ఆప్టు చేస్తూ ప్రతిపాదించిన తీర్మానం ఆమోదించారు.

పట్టణ ఇస్కస్ - శాలూకా శాంతి సంఘాల ఆధ్వర్యాన కాలేజి, హైస్కూలు విద్యార్థులకు జరిపిన వ్యాసరచన పోటీలలో విజేతలకు శ్రీ తల్లాప్రగడ సత్యనారాయణ మూర్తి బహుమతులను అందజేశారు.

డా॥ కె. శేషగిరిరావు వందన సమర్పణతో సభ ముగిసింది

సభా ప్రారంభంలోను, ముగింపులోను ప్రజానాట్యమండలి సభ్యులు గేయాలు పాడారు.

గుడివాడలో హోటల్ రేట్లు తగ్గింపు

గుడివాడ, ఆగస్టు 15

పట్టణంలో హోటళ్ళ తనిఖీదారులు రేటును పరిశీలించడానికిగాను ఈ నెల 11 న ఆర్ డి ఓ ఆఫీసులో హోటళ్ల యజమానులతో సమావేశం జరిపి ఆర్ డి ఓ శ్రీ వి యస్ శంకర నారాయణ రేట్లను నిర్ణయించారు కాఫీ.టీ 5 ఔన్సులకు 45 పైసలు 2 కప్పీ 125 గ్రాములు (పొందాడుతో) 30 పైసలు పెరుగు మినవట్లు 30 పైసలు, అరటిపండు ఉన్నా 45 పైసలు, ఒక దవాతి లేక 2 పూరీలు 45 పైసలు 2 వడ 35 పైసలు లోనం పెరుగుతో రు. 2.20 పైసలు.

ఈ రేట్లు వెంటనే అమలు పరచాలని అంటూ ఎప్పటికప్పుడు తనిఖీ చేయడానికి సివిల్ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు అందువల్ల అందరూ జాగ్రత్తగా వ్యవహరించి సహకరించాలని ఆర్ డి ఓ శ్రీ శంకర నారాయణ తహశీల్దారు శ్రీ యస్ వెంకటేశన్ కోరారు.

గుడివాడ మున్సిపల్ కమీషనరు శ్రీ సి. యస్. రాజశేఖరన్ హోల్డు అసిస్టు డా. కాశి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యం. వి యస్. బ్రహ్మానందం సభ్యులు సమావేశానికి హాజరయ్యారు.

వేరుశనగ నూనె ధర నిర్ణయం

పట్టణంలో వంటనూనెకు కొరత ఏర్పడిన దృష్ట్యా ఆర్, డి. ఓ శ్రీ వి యస్. శంకరనారాయణ, తహశీల్దారు, శ్రీ ఎన్. వి కటేశన్ నూనె వర్తకులకి సంబంధించిన టోకు వ్యాపారస్థులు, మిల్లర్లతో ప్రత్యేకంగా సమావేశ మరచి శనగనూనె ధర రు 6.30లుగా నిర్ణయించారు వెంటనే స్టాకులను తెప్పించి ప్రజల అవసరాలకు సరిపడ విక్రయించాలని లేనిచో కఠిన చర్యలకు గురి కావలసి వస్తుందని వర్తకులకు హెచ్చరిక చేశారు.

ప్రస్తుత కొరత కృత్రిమంగా కల్పించినదిగా సమావేశములో పాల్గొన్న అధికారులు అభిప్రాయపడ్డారు

కమిషనర్ శ్రీ వి యస్ రాజశేఖరన్, హోల్డు అసిస్టు డా. కాశి కమర్షియల్ టాక్సు అసిస్టు శ్రీ నాగమువి ప్రభృతులు సమావేశంలో పాల్గొన్నారు

ఆర్ అండ్ బి ఉద్యోగులకు పెన్షన్ పథకానికై విజ్ఞప్తి

కాకినాడ, ఆగస్టు 16

రోడ్లు భవనాలశాఖ ఉద్యోగులకు కూడా పెన్షన్ పథకాన్ని, ప్రావిడెంటు ఫండు పథకాన్ని అమలు చేయాల్సిందిగా కాకినాడ విభాగం రోడ్లు భవనాలశాఖ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు శ్రీ పి నరకు రామన్న, కార్యదర్శి శ్రీ పిహెచ్ కృష్ణమూర్తిలు విజ్ఞప్తిచేస్తూ గత నెల 27 న ముఖ్య మంత్రి శ్రీ వెంగళరావుకు, రోడ్లు భవనాలశాఖ మంత్రి పిహెచ్. వెంకటరావుకు మెమొరాండం సమర్పించారు.

ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు వీటిని అమలు చేస్తున్నట్లు వారు అందులో గుర్తు చేశారు

ఈ శాఖకు చెందినశాశ్వత రోడ్లు ఇన్‌స్పెక్టర్లకు సంబంధించి పదవీ విరమణ వయస్సును 55 సంవత్సరాలకు బదులుగా 60 సంవత్సరాలకు పెంచుచేయాలని వారు కోరారు

మెమొరాండాన్ని సమర్పించిన వారిలో శ్రీయుతులు కుడిపూడి ప్రభాకరరావు (యం యార్. ఎ.) నళ్ళ వెంకట్రావు (ఎం.ఎల్.ఎ)లు కూడా వున్నారు.

మెమొరాండాలను కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య, ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ఎ పి. టి యు పి. కార్యదర్శులకు కూడా సమర్పించారు.

రైస్ మిల్లు కార్మికులకు ఇ.ఎస్.ఐ. సౌకర్యం వర్తింపు

మచిలీపట్టణం రైస్ అండ్ ఆయిల్ మిల్స్ వర్కర్స్ యూనియన్ డిమాండ్

మచిలీపట్నం, ఆగస్టు 16

రైస్ మిల్లు కార్మికులకు ఇ ఎస్ ఐ. వైద్య సౌకర్యం వర్తింపచేయాలని మూతపడిన రైస్ మిల్లులను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని విద్యుత్ వ్యాపారం స్వాధీనం చేసుకోవాలని, ముడి కార్మికులకు పారిశ్రామిక చట్టం వర్తింపచేయాలని మచిలీపట్టణం రైస్ అండ్ ఆయిల్ మిల్స్ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి చేసింది.

ఈ నెల కిన టౌన్ హాలులో జరిగిన యూనియన్ 8 వ వార్షికోత్సవసభలో పై మేరకు విజ్ఞప్తి చేశారు. సభకు షేక్ గన్నీ అధ్యక్షత వహించారు.

1975-76 సంవత్సరానికి సంబంధించి కార్యదర్శి శ్రీ కుందేటి సుబ్బారావు ప్రవేశపెట్టిన నివేదికను సభ ఆమోదించింది.

అనంతరం 1976-77 సంవత్సరానికి నూతన ఆఫీసు బేరర్లను ఎన్నుకున్నారు.

షేక్ గన్నీ అధ్యక్షులుగా, వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులుగా, కుందేటి సుబ్బారావు ప్రధాన కార్యదర్శిగా, గడ్డం అదినారాయణ కోశాధికారిగా, శ్రీయుతులు టి. పిత్తయ్య గౌరవార్థి రామారావులు కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. మరో 12 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

మనవాయలు
ప్రజాహృదయాన్ని చూరగొన్న
అజాత శత్రువు, నిష్కళంక దేశభక్తుడు
శ్రీ చేబ్రోలు హనుమయ్యగారు
రవాణామంత్రి పర్యులుగా ప్రమాణస్వీకారం చేసిన
శుభ సందర్భంలో
మా హృదయ పూర్వక శుభాకాంక్షలు
ప్రసన్నలక్ష్మి టుబాకో కం.,
టుబాకో గ్రోయర్స్ & ఎక్స్‌పోర్టర్స్
మేనేజింగ్ పార్టనర్ : యం. నరసింహారావు
మేదరమెట్ల :: ఫోన్ : 7
ప్రకాశం జిల్లా

LATEST SOVIET BOOKS FOR CHILDREN

S. No.	Title	Amount Rs.Ps.
1.	The Sun Sat Down to sea a Shirt	0-60
2.	The Little Straw Bill	0-70
3.	Clever Masha	0-70
4.	Stork School	0-80
5.	Who is the Strongest	0-80
6.	Good Manners	0-60
7.	The Tale of the Dead Princess and Her Deliverer	1-20
8.	Masha and the Bear	0-40
9.	Friends	0-80
10.	Left in Charge	0-70
11.	Bacho and Gocha	1-20
12.	The Tigers Nephew	0-80
13.	The Elephant	1-00
14.	The Wolf who Song Songs	0-75
15.	Nine White Swans	0-60
16.	Mergen and his Friends	0-90
17.	The Rainbow Book	2-50
18.	The Frog Queen	5-00
19.	Tales of Amber Sea	5-00
20	The Yellow Hippo	0-40
21.	The Little Clay Hut	4-50
22.	Two Chanti Clears	2-00
23	The Fisherman and the Gold Fish	0-60
24	The Lion and the Dog	0-70
25.	The Blue Cup	2-00
26.	The Adventures of Tolya	4-00
27.	A Boy by the Sea	2-20
28	Ukranian Folk Tales	3-50
29.	When Daddy was a Little Boy	1-20
30.	Kids and Cubs	2-40
31.	The Ant and Astronaut	0-70
32.	Whose is the Sun	0-75
33.	The Fire Bird	3-75
34.	Rainbow Flower	1-00
35.	Dancing Perch ?	0-80
36	The Sun Princess and her Deliverer	1-00
37	The Fox and the Hare	0-90
38	The Circus	0-60
39	Magpie - Magpie	0-70
40	Mousie goes for Water	0-60

Postage Extra
Available with all Leading Booksellers
For Further Particulars
VISALAANDHRA PUBLISHING HOUSE,
VIJAYAWADA-4.
VISALAANDHRA BOOK HOUSE,
VIJAYAWADA * HYDERABAD
VISAKHAPATNAM & ANANTAPUR

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ : సి. రాఘవాచారి, ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ-520004, R. No. 1138/57